


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 14-07-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 289 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## రహదారులు, పోర్టు నిర్మాణానికి
# అధిక ప్రాధాన్యం

**పోలవరాన్ని కేంద్రమే పూర్తి చేస్తుంది : కేంద్రమంత్రి గడ్కరీ**



విశాఖపట్నం: రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇస్తామని కేంద్రమంత్రి గడ్కరీ స్పష్టం చేశారు. రోజుకు 40 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. సాగరమాల ప్రాజెక్ట్ కింద ఏపీకి 108 ప్రాజెక్టులు కేటాయించామని, పోలవరం ప్రాజెక్ట్‌ను కేంద్రమే పూర్తి చేస్తుందని ఆయన తెలిపారు. అభివృద్ధి కోసమే రాజకీయాలు ఉండాలని, ఏపీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని గడ్కరీ పేర్కొన్నారు.

*విశాఖలో చంద్రబాబు, గడ్కరీ పర్యటన*

సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి గడ్కరీ విశాఖలో పర్యటించారు. ఈ సందర్భంగా రూ. 6వేల కోట్లతో రోడ్డు నిర్మాణ ప్రాజెక్ట్‌లకు గడ్కరీ శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన కార్యక్రమంలో చంద్రబాబు, మంత్రులు పాల్గొన్నారు. రూ. 100 కోట్లతో విశాఖపోర్టు నుంచి ఎన్‌హెచ్-16 వరకు 4.15 కిలోమీటర్ల మేర నిర్మించిన రహదారిని కేంద్రమంత్రి జాతికి అంకితం చేశారు. రూ. 2,013 కోట్లతో ఆనందపురం-పెందుర్తి రోడ్డు విస్తరణ, రూ. 549 కోట్లతో షీలానగర్-సబ్బవరం రోడ్డు నిర్మాణానికి, రూ. 1,665 కోట్లతో రణస్థలం- నర్సన్నపేట రహదారి విస్తరణ పనులకు గడ్కరీ శంకుస్థాపన చేశారు.

*ఓడరేవు పోర్టు నిర్మాణం, బాబుకు లేఖ*
*నితిన్ గడ్కరీ, ఏపీకి 4లక్షల కోట్లు మంజూరు*

ప్రకాశం జిల్లా ఓడరేవుకు 3వేల ఎకరాలు కేటాయిస్తే పోర్టు నిర్మాణానికి తాము సిద్ధమని కేంద్ర షిప్పింగ్ మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ప్రతిపాదనలు అందిస్తామని తెలిపారు. విశాఖ పోర్టుకి కొత్తగా భూమి లభించే అవకాశం లేనందున ఈ పోర్టుపై ఒత్తిడి తగ్గాలంటే కొత్త పోర్టు అవసరమని ఆయన చెప్పారు.

విశాఖలో రెండు రోజుల పాటు దేశంలోని మేజర్ పోర్టుల పనితీరు, ఈ ఏడాది

తరువాయి 2లో..

## జనవరి నాటికి మంగళగిరి ఎయిమ్స్ సిద్ధం

**నిర్మాణ పనులు పరిశీలించిన కేంద్రమంత్రి జేపీ నడ్డా**

అమరావతి: వచ్చే జనవరి నాటికి మంగళగిరి ఎయిమ్స్ లో ఓపీ సేవలను ప్రారంభిస్తామని కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎయిమ్స్ ఓ విశిష్టమైన బహుమతిగా మిగులుతుందని చెప్పారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో నిర్మాణంలో ఉన్న ఎయిమ్స్ భవనాలను కేంద్రమంత్రి నడ్డా శుక్రవారం పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి నక్కా ఆనందబాబు, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి పూనం మాలకొండయ్య హాజరయ్యారు. మాజీ వైద్య శాఖ మంత్రి, బీజేపీ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ నడ్డా వెంట వచ్చారు. భవనాల

తరువాయి 2లో..

## వార్షిక రుణ ప్రణాళిక విడుదల




అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్షిక రుణ ప్రణాళికను రూ.1,94,220 కోట్లుగా ఖరారుచేశారు. ఈ మేరకు అమరావతి ప్రజావేదిక హాల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దీన్ని ఆవిష్కరించారు.

ప్రాధాన్యేతర రంగానికి రూ.50 వేల కోట్లు కేటాయించగా, భారీ పరిశ్రమలకు రూ.10,457 కోట్లు , ఎంఎస్‌ఎంఈలకు రూ.3,745 కోట్లు కేటాయించారు. మైక్రో ఎంటర్ ప్రైజెస్‌కు రూ.14,028 కోట్లు, స్మాల్ ఎంటర్ ప్రైజెస్‌కు రూ.11,500 కోట్లు, మీడియం ఎంటర్ ప్రైజెస్‌కు రూ.2,733 కోట్లు కేటాయించారు.

మొత్తం ఎంఎస్‌ఎంఈ రుణాలు రూ.28,261 కోట్లు కాగా వ్యవసాయ రుణ ప్రణాళిక మొత్తం రూ.1,01,564 కోట్లుగా తేల్చారు. స్వల్పకాలిక ఉత్పాదక రుణాలు రూ. 75,000 కోట్లు కాగా.. వీటిలో కౌలు రైతులకు ఆర్థిక సాయంగా రూ.7,500 కోట్లు కేటాయించారు. వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలకు రూ.21,323 కోట్లు కేటాయించారు. వ్యవసాయ మౌలిక సదుపాయాలు రూ.241 కోట్లు, అనుబంధ కార్యక్రమాలకు రూ.5వేల కోట్లు, మొత్తం వ్యవసాయ రుణాలు రూ.1,01,564 కోట్లు కేటాయించారు. సమర్థమైన చేకూర్పు విధానాలు అన్ని రంగాలలో అమలు చేయడం ద్వారా అభివృద్ధి సాధించగలుతామని సీఎం అన్నారు. ప్రాధాన్య అంశాలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని సీఎం సూచించారు.

ఇందుకోసం బ్యాంకుల పరిధిలో, ప్రాంతాల పరిధిలో, గ్రామాల పరిధిలో లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు

తరువాయి 2లో..

## ఆదరణతో బీసీల
# ఆత్మగౌరవం వృద్ధి

**రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



విశాఖపట్నం: వెనుకబడిన తరగతుల ఆర్థికాభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వం ఆదరణ పథకాన్ని ప్రారంభించినట్లు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెం ఆదరణనాయుడు పేర్కొన్నారు. శుక్రవారం ఎంవిపి కాలనీ ఆళ్వార్దాస్ మైదానంలో బిసి సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన ఆదరణ-2లో వివిధ వృత్తుల వారికి అవసరమైన ఆధునిక పరికరాల ప్రదర్శనను మంత్రులు అచ్చెన్నాయుడు, అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల్లో కులవృత్తి, చేతివృత్తి పనివారు తమ ఆర్థిక జీవన స్థితిపెంచేందుకు ఆదరణ పథకాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. వివిధ కుల వృత్తులకు ఉపయోగపడే ఆధునిక పనిముట్లు, యంత్రాలను అవగాహన కొరకు ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలో వాటి యొక్క ఉపయోగాన్ని సామర్థ్యాన్ని స్వయంగా చూసి, తమ వృత్తికి తగిన పరికరం లేదా యంత్రాన్ని ఎన్నుకోవాలన్నారు. దానిని కొనుగోలు చేయడానికి రుణ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. ఈ ప్రదర్శనను అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బీసీలకు 70 శాతం సబ్సిడీ ఇస్తుండగా 20% కార్పొరేషన్ చెల్లిస్తున్నట్లు కేవలం 10 శాతం మాత్రమే లబ్ధిదారుడు పెట్టుబడి ఉంటుందన్నారు. గతంలో కూడా తమ ప్రభుత్వం ఆదరణ పథకాన్ని

తరువాయి 2లో..




**విశాఖ వేదికగా అమరావతి ఆధ్వర్యంలో**
## టై ఇంపాక్ట్ 3018 సదస్సు


**మంత్రి గంటా శ్రీనివాసరావు**



విశాఖపట్నం: ప్రతిభను గుర్తించడంతో పాటు వ్యవస్థాపకతను ప్రోత్సహించడంలో విద్యా సంస్థల పాత్ర చాలా కీలక మైనదని రాష్ట్ర మానవ వనరుల శాఖామంత్రి గంటా శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. ది ఇండస్ ఇంటర్ప్రెన్యూర్స్ ( టై ) అమరావతి ఆధ్వర్యంలో టై ఇంపాక్ట్ 2018 మొదటి సదస్సు విశాఖ నగరంలో

తరువాయి 2లో..

## పవన్ కల్యాణ్ కంటికి శస్త్రచికిత్స



హైదరాబాద్: జనసేన అధినేత, ప్రముఖ నటుడు పవన్ కల్యాణ్‌కు కంటికి గురువారం శస్త్రచికిత్స నిర్వహించారు. కొద్దిరోజుల కిందట ఆయన ఎడమ

తరువాయి 2లో..



# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని, ఎమ్మెల్సీ కోలగట్లను విమర్శించే స్థాయి దేశం నేతలకు లేదు



విజయనగరం : ఎమ్మెల్సీ కోలగట్లను, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని విమర్శించే అర్హత, స్థాయి దేశం పార్టీ నేతలకు లేదని మండల పార్టీ అధ్యక్షులు నడిపేన శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి బోడశింగి రామరత్నం, పొట్నూరు సత్యనారాయణలు అన్నారు. గురువారం ఎమ్మెల్సీ కోలగట్ల నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఐవిపి రాజు జెండాలు కట్టడానికి, మైకుపట్టుకోవడానికే పరిమితం అని అలాంటి వ్యక్తులు కోలగట్లను విమర్శించడం, తరచూ పార్టీలను కోలగట్ల మారుస్తారంటూ ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఓట్లు వేసిన జనం పార్టీ జెండాను మోసే నాయకులు, దేశం పార్టీ నేతలకు కనబడరని అన్నారు. చంద్రబాబునాయుడు ఏ పార్టీ నుంచి వచ్చారో ఐవిపిరాజుకు తెలియదా అని అన్నార. తెలుగుదేశం నేతలు రాజకీయాన్ని వ్యాపారంగా మార్చేసారన్నారు. మభ్యపెట్టే మాటలు ప్రజలు వినే స్థితిలో లేరని, వాస్తవాలు గమనిస్తున్నారన్నారు. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే దేశం నేతకలు మంచిదన్నారు. మాజీ ఎంపిటిసి బోడశింగి రామరత్నం మాట్లాడుతూ తాను తెలుగుదేశం గుర్తుపై ఎంపిటిసిగా గెలిచిన వ్యక్తినన్న సంగతి ఐవిపి రాజుకు తెలియదా అని అన్నారు. ఏనాడు దేశం నేతలు మా సమస్యలు పరిష్కరించలేదని, తనకే పార్టీ నేతలు న్యాయం చేయకపోతే తనను నమ్ముకున్న ప్రజలకు ఏవిధంగా సహాయం చేస్తారని, అందుకే తాను కోలగట్ల నాయకత్వం నచ్చి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరామన్నారు. పార్టీలో చేరినవారంతా దేశం పార్టీవారు కాదు అని ఐవిపి రాజు అనడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే మంచిదన్నారు. విలేకరుల సమావేశంలో సర్పంచ్ అలమండ అప్పలరాజు, అధికార ప్రతినిధి చిట్టి సన్యాసప్పడు, మాజీ సర్పంచ్ లెంక జగ్గునాయుడు, డా.సత్యనారాయణ, తుమ్మగంటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# చిప్పాడలో చేపల చేరువులు పనులు ఆపాలని

## తహశీల్ధార్‌కు వినతిపత్రం



భీమునిపట్నం : భీమిలి మండలం చిప్పాడ పంచా యతీ పరిధిలో గల సిటి నగర్ లో సుమారు పది ఎకరాల్లో చేపల చేరువులు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుండగా స్థానికులు జనసేన ప్రతినిధి ఆలివర్ రాయి పార్టీ సభ్యు లతో కలిసి అడ్డుకున్నారు. దీనివల్ల భూగర్భ జలాలు కలుషితం మవ్వడమే కాకుండా నీటి కొరత ఏర్పడుతుందని అందువల్ల గ్రామం ఖాళీ చేసే దుస్థితి ఏర్పడుతుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారని . జనసేన ప్రతినిధి ఆలివర్ రాయి అన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజాభి ప్రాయం సేకరణ జరగకుండా పంచాయతీ నుండి ఎన్.ఓ సి లేకుండా చేపల చెరువులు ఏర్పాటుకు అనుమతులు ఎలా వచ్చా యని ప్రశ్నించారు. ఇప్పటికే దగ్గరలో ఉన్న దీవిస్ పరిశ్రమ వెదజల్లే కాలుష్యం వల్ల చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు అనేక ఆనారోగ్యపాలు గురవుతున్నా రన్నారు. ఇప్పుడు చేపల చేరువులు చిప్పాడ పంచాయితీ చుట్టూ ప్రక్కల గ్రామాలతో పాటు ఇంకా అనేక గ్రామాలకు త్రాగు నీరు కలుషితం అవుతుందని అన్నారు.

వెంటనే చేపల చేరువులు పనులు ఆరోపించాలని డిమాండ్ చేస్తూ జనసేన ప్రతినిధి ఆలివర్ రాయి పార్టీ సభ్యులు ఆప్రాంత బాధితులు కలిసి తహసిల్దార్ కార్యా లయం వద్ద నినాదాలు చేసి తహసిల్దార్ గంగాధరరావు కు వినతిపత్రం అందజేశారు.

# విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు పంపిణీ



విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

నర్సీపట్నం : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వేములపూడి శివారు అప్పన్నపాలెం ప్రాధమిక పాఠశాల విద్యార్థులకు పద్మనాభుని కన్నయ్య శెట్టి, సుతాపల్లి శ్రీకాంత్‌ల ఆర్ధిక సహాయంతో సుమారు రూ.7వేల విలువ చేసే బ్యాగులు పుస్తకాలను జోన్ చైర్మన్ బేతిరెడ్డి విజయ్ కుమార్, రాబోవు ప్రెసిడెంట్ ఎస్.శ్రీకాంత్, ట్రెజరల్ సిహెచ్.సతీష్, సభ్యుల చేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ రోటరీ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్య క్రమాలు చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగానే పుస్తకాలు, బ్యాగులను విద్యార్థులకు అంద జేసినట్లు తెలిపారు.

# తూర్పుకాపులకు సర్టిఫికేట్ల జారీలో నిర్లక్ష్యం తగదు



తహశీల్దార్ కనకారావుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నాతవరం : ఉత్తరాంధ్రలో గల నాతవరం మండలం ప్రాంతంలో తూర్పు కాపులకు సర్టిఫికేట్లు జారీ విషయంలో నిర్లక్ష్యం తగదని, వెంటనే సర్టిఫికేట్లు జారీ చేయాలని నాతవరం మండల పరిధి ప్రాంత తూర్పు కాపులు తహశీల్దార్ కనకారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రాంత కాపులు మాట్లాడుతూ గతంలో ఉత్తరాంధ్రలో నివసించే కాపులను మొత్తం తూర్పు కాపులుగా గుర్తించి బిసిడి కేటగిరిగా నిర్ణయించి ప్రభుత్వం జిఒ ఇచ్చినప్పటికి మా ప్రాంతంలో జారీ చేయడం లేదన్నారు. కావున ఇప్పటికైనా తూర్పుకాపులకు సర్టిఫికేట్లు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూర్పు కాపులు పి.మణికంఠ, వి.మహేష్, ఎ.అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టర్ దృష్టికి

# మన్యం కోసం సమస్యలు

కొయ్యూరు : మన్యం కోసం ముందడుగు పాదయాత్రలో గుర్తించిన ఏజెన్సీ సమస్యలను వివిధ శాఖల వారీగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లినట్లు బిజెపి నేత, కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు లోకులగాంధీ తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అల్లూరి అనుచరులైన గాం గంటందొర, మల్లుదొర కుటుంబీకులకు ప్రభుత్వం ఇంకా ఇళ్లు ఇవ్వలేదని తెలిపామన్నారు. జాతీయ స్థాయిలో చెస్ బాక్సింగ్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన బత్తుల గంగోత్రికి ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని, 2013లో ఇళ్లు కాలిపోయిన బాలారం గ్రామస్థులకు న్యాయం చేయాలని, పాదయాత్రలో గుర్తించిన మంచినీరు, విద్య, వైద్యం, రోడ్లు విద్యుత్ సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# చెరకు రైతు బకాయిలు తక్షణమే చెల్లించాలి

విజయనగరం : ఎన్.సి.ఎస్ షుగర్‌ప్యాక్టరీ చెరుకు రైతులకు ఫ్యాక్టరీ యాజమాన్యం చెల్లించవలసిన బకాయిల చెల్లింపులకై ఆ ప్రాంతానికి చెందిన రాష్ట్రమంత్రి సుజయ్‌కృష్ణరంగారావు, పార్లమెంట్ సభ్యులు అశోక్‌గజపతిరాజులు ఎందుకు చొరవతీసు కోరని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాజకీయవ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చినశ్రీను) ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక సత్యాకార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్వతీపురం డివిజన్‌లోని 19 మండలాలకు చెందిన రైతులు ఫ్యాక్టరీకి చెరుకు సరఫరా చేస్తున్నారని, వీరికి యాజమాన్యం 13కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించవలసి ఉందని దీనిపై మంత్రి, పార్లమెంటు సభ్యుడు చొరవ తీసుకొని బకాయిలు చెల్లించేలా చూడవలసిన బాధ్యత వారిపై లేదా అని ఆయన నిలదీశారు. ఈ సీజన్‌లో ఫ్యాక్టరీని యాజమాన్యం నడుపుతుందా లేక ప్రభుత్వం నిర్వహిస్తుందా అన్న సందిగ్దంలో రైతులున్నారని వారిలో గల భయాందోలనలు తొలిగించి స్పష్టత ఇవ్వాలని వారిని కోరారు. చెరుకు రైతులకు బకాయిలు అందనందున బ్యాంకుల అప్పులు చెల్లించలేక కొత్త రుణాలు పొందలేక ప్రైవేటు వడ్డీవ్యాపారులు దగ్గర వారి ఆస్తులు తనఖా పెట్టి తిరిగి చెరుకు పండిస్తున్నందున యాజమాన్యం ఫ్యాక్టరీని నడపవలసిన అవసరం ఉందని శ్రీనివాసరావు తెలిపారు. మొన్నజరిగిన చెరుకు రైతుల ధర్నాలో మాజీ మంత్రి రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియరు నాయకులు బొత్స సత్యనారాయణ పాల్గొని చెరుకు రైతులకు ముందుగా 70శాతం బకాయిలు చెల్లించి ఆతరువాత మిగిలిన 30శాతం చెల్లించి యాజమాన్యం ఈ సీజన్‌లోక్రష్షింగ్ జరపాలని సూచించారన్నారు. అక్టోబరు, నవంబరు నెలల సీజన్‌లో 4 లక్షల నుండి 5 లక్షల టన్నుల చెరుకు క్రష్షింగ్ చేయవలసి ఉంది అని యాజమాన్యం ఇందుకు పూనుకోవాలన్నారు. చెరుకు రైతుల బకాయిల సమస్య పరిష్కారం ప్రక్కన పెట్టిస్థానిక శాసనసభ్యుడు రాజకీయ విమర్శలకు దిగడం సరకాదని శ్రీనివాసరావు హితవు పలికారు. రైతులపై కాల్పులు జరిపిన చరిత్ర తెలుగుదేశందని ఎమ్మెల్యే తెలుసుకుంటే మంచిదన్నారు.

# 3.25 కోట్లతో కేసలి వద్ద ఎత్తిపోతల పథకం

## ఎపిఎస్ఐడిసి పర్యవేక్షణ ఇంజనీరు త్రివిక్రమరావు



ఎత్తిపోతల పథకం పర్యవేక్షణలో ఇంజినీరు త్రివిక్రమరావు

పాచిపెంట : పాచిపెంట మండలం కేసలి గ్రామం వద్ద సాగు అవసరాలు కోసం ఎత్తిపోతల పథకం మంజూరి కాబడిందని ఎపి నీటిపారుదల అభివృద్ధి సంస్థ పర్యవేక్షణ ఇంజనీరు త్రివిక్రమరావు తెలిపారు. గురువారం ఆయన కేసలి గ్రామంలో గల సాగుభూములు, ఎత్తిపోతల పథకం నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెద్దగెడ్డ జలాశయం నుండి సాగునీటి అవసరం కలిగిన కేసలి, కొటికిపెంట పంచాయతీలకు చెందిన సుమారు 425 ఎకరాలు సాగుభూములకు నీరు అందించిన సమార్థ్యం కలిగిన ఎత్తిపోతల పథకం ఏర్పాటు కొరకు 3 కోట్ల 25 లక్షలు రూపాయలు వ్యయం కాగలదని అంచనాలు ఖరారు చేశామని తెలిపారు. ప్రస్తుతం పనులు ప్రారంభం జరుగుతుందని తెలిపారు.

ఎత్తిపోతల పథకం పనులు పూర్తికి దాదాపుగా రెండు సంవత్సరాలు సమయం పడుతుందని పర్యవేక్షణ ఇంజనీరు తెలిపారు. ఎత్తిపోతల పథకం సుమారు 60 వరకు రైతు కుటుంబాల వారికి లబ్ధి కలుగుతుందని తెలిపారు. అందులో 50 వరకు బిసి కుటుంబాలు కాగా దళితులు, గిరిజనులకు చెందిన మరో 10 కుటుంబాలు వారు ఆయకట్టు దారులుగా గుర్తించడం జరిగిందని ఎస్ఇ త్రివిక్రమరావు వివరించారు. ఎత్తిపోతల పథకం నిర్మించిన తర్వాత ఆయకట్టు రైతులు ఒక సొసైటీగా ఏర్పడి ఆ సొసైటీ పర్యవేక్షణలో నిర్వహణ పనులు చేపడతారని వివరించారు. అందుకు గాను ఆయకట్టు రైతులు ఎకరానికి నిర్ణయించిన ధర ప్రాప్తికి నీటి తీరువా చెల్లించడం ద్వారా నిర్వహణ వ్యయం కింద ఉపయోగ పడుతుందని తెలిపారు.

ఈమేరకు ఆయకట్టు భూములకు నీరు మళ్లింపు కొరకు అవసరమైన నీటి పైపులు, కాలువలు నిర్మాణాలు ఏర్పాటు జరుగుతుందని ఎస్ఇ వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఇ వెంట ఇఇ కె.సుబ్బారావు, డిఇఇ శ్రీనివాసరావు, సహాయక ఇంజనీరు సత్యప్రసాద్‌తో పాటు కేసలి, కొటికిపెంట గ్రామాల రైతులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

# రహదారులు, పోర్టు నిర్మాణానికి అధిక ప్రాధాన్యం

అనుసరించాల్సిన వ్యూహం, కార్యాచరణలపై ఆయన సహాయ మంత్రులతో కలిసి శుక్రవారం సమీక్షించారు. సమీక్ష వివరాలను మీడియా సమావేశంలో వెల్లడించారు.

**పోర్టుల అభివృద్ధి..**

పోర్టుల అభివృద్ధికి అవసరమైన కొత్త ప్రాజెక్టులపై దృష్టి సారించామని, ఇందులో భాగంగానే ఆక్వా, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతికి అన్ని పోర్టుల సదుపాయాలను విస్తరించాలని నిర్ణయం తీసుకున్నామని గడ్కరీ వెల్లడించారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన ఏర్పాట్లు అన్ని పోర్టుల్లో చేయాలని, ప్రయోగాత్మకంగా చేసిన ప్రాజెక్టు మంచి ఫలితాలను ఇచ్చిందని వివరించారు. ఏపీకి 4లక్షల కోట్లు ఈ సందర్భంగా

వివిధ అభివృద్ధి పనులకు నితిన్ గడ్కరీ శ్రీకారం చుట్టారు. కాగా, సాగర్ మాల, భారత్ మాల ప్రాజెక్టుల వల్ల దేశంలో జలరవాణా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి ఈ ప్రాజెక్టులు, ఇతర పథకాల కింద రూ.4లక్షల కోట్లకు పైగా మంజూరు చేసినట్లు వివరించారు.

డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ప్రైవేటీకరణ ఆలోచన లేదు డ్రెడ్జింగ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా ప్రైవేటీకరించే యోచన లేదన్నారు. విశాఖ, పారదీప్, న్యూమంగళూరు పోర్టులు దీని బాధ్యతను తీసుకుంటాయన్నారు. డీసీఐని బలోపేతం చేయడమే మా లక్ష్యమని, దీనికి సంబంధించి కెబినెట్ నోట్ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. డీసీఐ సేవల్లో మరింత పోటీ పెంచి, మరికొన్ని ఉద్యోగాలు కల్పిస్తామని గడ్కరీ తెలిపారు.

పోర్టుల ఆధునీకరణ పోర్టుల ఆధునీకరణ, యాంత్రీకరణంగా గైడ్ చేసేందుకు మద్రాస్ ఐఐటీ సహకారం తీసుకుంటున్నామని తెలిపారు. మురుగు నీరు సముద్రంలో చేరకుండా సీవెజ్ ప్లాంట్‌ల నిర్మాణం అన్నీ పోర్టులకు తప్పనిసరి చేశామని కేంద్రమంత్రి పేర్కొన్నారు.

# జనవరి నాటికి మంగళగిరి ఎయిమ్స్ సిద్ధం

పరిశీలనకు ముందు మంత్రి.. ఎయిమ్స్, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఆ తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అన్ని రాష్ట్రాల్లో ఎయిమ్స్ స్థాయి వైద్య సంస్థ ఉండాలన్న ఉద్దేశంతో కొత్తగా 13 ఎయిమ్స్ లను ప్రారంభించినట్లు చెప్పారు. అన్నింటిలోకి ఆంధ్రప్రదేశ్ ఎయిమ్స్ పెద్ద ప్రాజెక్ట్ అని.. అందుకోసం రూ.1600 కోట్లకు పైగా ఖర్చు చేయనున్నామని చెప్పారు. ఎయిమ్స్ మొదటి దశ పూర్తి కావడానికి వచ్చే మార్చి వరకు గడువున్నా.. ప్రధాని సూచనలతో జనవరికే సిద్ధం చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఎయిమ్స్ వైద్య కళాశాల తరగతులు ఆగస్టులో ప్రారంభమవుతాయని.. ఇప్పటికే అధ్యాపకుల నియామకం మొదలైందని చెప్పారు. ఎయిమ్స్ నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని తెలిపారు. ఎయిమ్స్ కోసం రాష్ట్ర ప్రభుత్వం విలువైన 185 ఎకరాల భూమిని అందించిందని.. అన్ని అనుమతులు త్వరితగతిన అందించామని రాష్ట్ర మంత్రి నక్కా ఆనందబాబు చెప్పారు.

# ఆదరణతో బీసీల ఆత్మగౌరవం వృద్ధి

ప్రవేశపెట్టి బీసీల ఆత్మగౌరవాన్ని పెంపొందించింది అన్నారు. ఆధునిక పనిముట్లు కొనుగోలు చేయుటకు పది వేల నుండి 30 వేల వరకు రుణసదుపాయం ఉంటుందన్నారు. రాష్ట్రంలో 75 బీసీ ఆశ్రమ పాఠశాలలు 12 జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అత్యంత వెనుకబడిన జాతులకు ప్రత్యేకంగా 30వేల రుణ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. బీసీల సంక్షేమానికి 11 ఫెడరేషన్ల ద్వారా రూ. 690 కోట్లు ఖర్చు పెట్టామన్నారు. చేనేత బోర్డు ద్వారా 24 లక్షల కార్మికులకు న్యాయం చేకూర్చామన్నారు. రహదారులు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ రాష్ట్రంలో 125 వెనుకబడిన తరగతుల కులాలను గుర్తించినట్లు వారి అభివృద్ధికి అనేక పథకాలను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. మేధావులతో నిపుణులతో ఆలోచన చేసి ఆదరణ పథకాన్ని అందించారని చెప్పారు. అందుబాటులోనికి వచ్చిన విజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ఆధునిక పరికరాలతో వేగవంతమైన నాణ్యమైన పనులు చేయవచ్చన్నారు. 110 రకాల యంత్రాలు పనిముట్లను ప్రదర్శనలో పెట్టారని వాటి పట్ల అవగాహన కలిగించుకోవాలన్నారు. అంతకుముందు మంత్రులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల దండలు వేశారు. అనంతరం మంత్రులు ప్రదర్శనలో పెట్టిన యంత్రాలు పనిముట్లను పరిశీలించారు. ఓకే కార్యక్రమానికి విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు అధ్యక్షత వహించగా శాసనసభ్యులు చిన్నారాయణ మూర్తి, పి జి వి ఆర్ నాయుడు, పీలా గోవింద సత్యనారాయణ, జిల్లా కలెక్టరు ప్రవీణ్ కుమార్, ఆపరేషన్ ఈ డి గీతాదేవి, బిసి సంక్షేమ అధికారి ది నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ వేదికగా అమరావతి ఆధ్వర్యంలో టై ఇంపాక్ట్ 2018 సదస్సు

నిర్వహించారు. శుక్రవారం ఈ సదస్సును అయన స్థానిక హోటల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విజయవంతమైన ఇన్నైబరేట్లు, విద్య సంస్థల్లోని ఈ సేల్స్ నుంచి స్పీకర్లను టై ఇంపాక్ట్ తీసుకురావడంతో పాటు వారి అనుభవాలను పంచుకుంటూ ఆంధ్ర ప్రదేశ్‌లోన్ సంస్థలు ఈ సేల్స్ ఇన్నైఉబేషన్ సెంట్రల్ ఏర్పాటు చేయడానికి మార్గ నిర్దేశకత్వం చేశారన్నారు. విద్యార్థి వ్యాపారవేత్తలు, స్టార్ట్ అప్‌లను క్యాంపస్‌లోనే ఏ విధంగా తీర్చిదిద్దాలి వివరించారు. సదస్సు లక్ష్యం వ్యవస్థాపకతలో అధ్యక్షులు సతీష్ చంద్ర మాట్లాడుతూ వైజాగ్‌లో ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ భాగస్వామ్యంతో మొదటి ఇంపాక్ట్‌ను నిర్వహించే మంచి అవకాశం వచ్చిందని, ఆహుతుల నుంచి మంచి స్పందన లభించినప్పుడే విజయం సాధించగలుగుతామన్నారు. ఈ సదస్సులో ఏపీ ఐ ఎస్ సీఈఓ డాక్టర్ వల్లి కుమారి, సురేష్ రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కల్యాణ్ కంటికి శస్త్రచికిత్స

కంటిపై కురుపు ఏర్పడింది. అయినప్పటికీ అలాగే ప్రజా పోరాటయాత్రలో పాల్గొంటున్నారు. కంటి మీద కాంతి పడకుండా నల్లని అద్దాలు వాడుతున్నారు. ఈనేపథ్యంలో పవన్ హైదరాబాద్ ఎల్వీప్రసాద్ ఆసుపత్రిలో చేరారు. ఆయన్ను పరీక్షించిన వైద్యులు చిన్న శస్త్రచికిత్స ద్వారా కురుపును తొలగించారు. గురువారం సాయంత్రానికి డిశ్చార్జి చేశారు. రెండు రోజులు విశ్రాంతి తీసుకోవాలని పవన్‌కు వైద్యులు సూచించినట్లు సమాచారం. ఈనెల 16 నుంచి తూర్పుగోదావరి ప్రజాపోరాట యాత్రలో పవన్ పాల్గొనాల్సి ఉంది. పవన్‌కు చేసిన చికిత్స విజయవంతమైందని ఆసుపత్రి వ ర్గాలు ధ్రువీకరించాయి.

# భాజపాతో దూరానికి కారణమదే

## చంద్రబాబు

విశాఖపట్నం : పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ప్రతి రూపాయికీ కేంద్రానికి లెక్కలు చెప్పేందుకు సిద్ధమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మొత్తం ఖర్చును భరిస్తామన్న కేంద్ర జలవనరుల శాఖమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటనను ఆయన స్వాగతించారు. గిరిజనులకు పునరావాస నిధుల్ని కేంద్రం స్వయంగా వారి ఖాతాల్లో జమ చేసినా తమకు అభ్యంతరం లేదని సీఎం స్పష్టంచేశారు. విశాఖ బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ హాలులో జరిగిన జాతీయ రహదారుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో గడ్కరీతో కలిసి సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భాజపాతో తెదేపా దూరానికి కారణాలను వెల్లడించారు. విభజన హామీలు అమలుచేయకపోవడమే ఇరుపార్టీల మధ్య దూరానికి కారణమని చెప్పారు. విభజన హామీలు నెరవేరిస్తే ఇబ్బందులు ఏముంటాయని చంద్రబాబు ప్రశ్నించారు. అన్నీ చేస్తామని కేంద్రం చెబుతోంది కానీ.. ఎంత సమయంలో చేస్తారనేదే ముఖ్యమన్నారు. ఐదేళ్లలో కాకుండా పదేళ్లకు చేస్తే ఎలా? అని చంద్రబాబు ప్రశ్నించారు. ఐదేళ్ల సమయం చాలా విలువైనదన్నారు.

పోలవరం ప్రాజెక్టులో సహాయ, పునరావాసం ఎంతో ముఖ్యమన్నారు. నూరు శాతం పారదర్శకంగా నిర్మాణం చేపడతామని హామీ ఇస్తున్నట్టు చెప్పారు. గోదావరి జలాలతో కర్ణాటక, తమిళనాడు సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధమని సీఎం ప్రకటించారు.

రాష్ట్ర ప్రయోజనాలు సాధించేందుకు అంతా ఐక్యంగా ఉండాలన్నారు. విభజన సమస్యలను అధిగమించేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నట్టు సీఎం చెప్పారు. ఆరు వరుసల రహదారుల దిశగా గడ్కరీ నిర్ణయం తీసుకోవడం మంచి పరిణామమని సీఎం చంద్రబాబు ప్రశంసించారు.

వివిధ రహదారులను అభివృద్ధి చేయాలని గడ్కరీని కోరారు.

# ఇగ్నో 2018 జులై ప్రవేశాలకు ఆఖరు తేదీ పొడిగింపు

విశాఖపట్నం : ఇగ్నో జూలై 2018 సెషన్ కు డిగ్రీ, మాస్టర్స్ మరియు అన్ని డిప్లమాలకు ఆఖరు తేదిని పొడిగించింది. ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) జులై 2018 గాను మాస్టర్స్, బాచిలర్ డిగ్రీ మరియు డిప్లొమా ప్రోగ్రామ్స్ లలో ప్రవేశానికి ఆఖరు తేదీని 31.07.2018 వరకు పొడిగించారు. ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లా మరియు యానాం లలో నివసించు అభ్యర్థులు

ఆన్ లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. అభ్యర్థులు కింద ఇవ్వబడిన లింక్ క్లిక్ చేసి తమ ప్రవేశానికి ధరఖాస్తు చేసుకోగలరు.

https://onlineadmission.ignou.ac.in/admission/ SC/ST అభ్యర్థులకు ప్రవేశ రుసుము లేదు: డిగ్రీ, డిప్లొమా మరియు పి.జి డిప్లొమా ప్రోగ్రామ్స్ లలో చేరదలచిన SC/ST అభ్యర్థులకు ఫీజు మినహాయింపు కలదు. రాజ/రూ అభ్యర్థులకు ఉద్దేశించిన దరఖాస్తులు అధ్యయన కేంద్రాలలో/ప్రాంతీయ కేంద్రములో లభించును. అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తులను ఇగ్నో విశాఖపట్నం కేంద్రానికి పంపించాలి.

**ఇగ్నోలో హిజ్రా లకు ఫీజ్ మినహాయింపు**

హిజ్రాలు ఉన్నత విద్యను అభ్యసించటంలో తోడ్పడే దిశగా ఇగ్నో హిజ్రా లకు అన్ని కోర్సులలో (పి .జి, డిగ్రీ, డిప్లొమో మరియు సర్టిఫికెట్ కోర్సులు) పూర్తి ఫీజ్ మినహాయింపు ఇవ్వటం జరుగుతున్నది.

అటువంటి అభ్యర్థులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో గుర్తింపబడిన వైద్యుడు జారీ చేసిన ధ్రువపత్రాన్ని మరియు ఆధార్ కార్డుతో కలిపి జమ చేయవలెను.

# ఐఓటి 'పరిజ్ఞానంపై గీతం లో వర్క్‌షాప్



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం ఆద్వర్యంలో 'ఐఓటి-సిస్టమ్ డిజైన్ ' అనే అంశంపై మూడు రోజుల పాటు జరిగే వర్క్ షాప్‌ను శుక్రవారం ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయిన మాట్లాడుతూ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి) పరిజ్ఞానంపై ఇంజనీరింగ్ కోర్సులు అభ్యసించే విద్యార్థులకు అవగాహన అవసరమన్నారు.ప్రముఖ ఐటి సంస్థలు ప్రాంగణ నియమాకాల సమయంలో విద్యార్థులలో నూతన పరిజ్ఞానం పట్ల అవగాహన ఏమేరకు ఉందో పరిక్షిస్తున్నాయన్నారు. ఐఓటి, బిగ్‌డేటా, కోడింగ్ వంటి అంశాలపై ఇంజనీరింగ్ విద్యార్థులలో అవగాహనకు వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నామన్నారు.

కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ కె.తమ్మిరెడ్డి మాట్లాడుతూ భారత ప్రభుత్వ ఆకర్షణీయి నగరాలలో రానున్న కాలంలో ఐఓటి పరిజ్ఞానం ఉన్న వారికి అవకాశాలు మెండుగా లభిస్తాయన్నారు.అన్ని రకాల వ్యవస్థలను నియంత్రణలో ఉంచడానికి ఐఓటి ఉపయోగ పడుతుందన్నారు.

స్టెప్స్ నాలెడ్జి సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డైరక్టర్ వి.ఎస్.రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు సిద్ధాంతాలపై అవగాహన ఎంత అవసరమో ప్రాక్టికల్ శిక్షణ అంతగా ముఖ్యమన్నారు. నూతన సాంకేతక పరిజ్ఞానం ఉన్న వారికి మాత్రమే అవకాశాలు లభిస్తాయన్నారు.ఐఓటి పరిజ్ఞానం ప్రపంచ వ్యాప్తంగా అన్ని వ్యవస్థలను ప్రభావితం చేసేదిగా మారబోతోందన్నారు.కార్యక్రమం కో-ఆర్డినేటర్ డాక్టర్ టి.శంకర రావు మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ వరకు జరిగే వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్స్‌తో అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

## మేనేజ్‌మెంట్ విద్యలో అంతర్జాతీయ ప్రమాణాలు

### గీతం మేనేజ్‌మెంట్ కళాశాలడీన్ ప్రొఫెసర్ పి.షీలా



సాగర్‌నగర్ : మేనేజ్‌మెంట్ విద్యాబోధనలో అంతర్జాతీయ ప్రమాణాలను నెలకొల్పేదిశగా ప్రణాళికలు రుపొందించామని ఇప్పటికే పలు విదేశీ విశ్వవిద్యాలయాలతో సంయుక్త ఒప్పందాలు కుదుర్చుకున్నామని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షీలా పేర్కొన్నార. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో నూతనంగా ప్రవేశం పొందిన ఎంబిఎ, బిబిఎమ్, బికామ్ విద్యార్థులకు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. నూతన అంశాలతో మేనేజ్‌మెంట్ కోర్సులను రూపొందించడంలో ముందుంటా మన్నారు. అంతర్జాతీయ అకౌంటింగ్ కోర్సులకు ఇస్తున్న శిక్షణ ద్వారా ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో సీమ,ఎసిసిఎ లో ఉత్తర్ణత సాధిస్తున్నారని తెలిపారు.

ప్రాంగణ నియమకాలలో గత ఏడాది రాష్ట్రంలో నూతన రికార్డు నెలకొల్ప మన్నారు.కార్యక్రమంలో వైజాగ్ సీపోర్టు సంస్థ ఛైర్మన్ రాగం కిషోర్ హజరై విద్యార్థులకు దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా బ్రిడ్జి కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారు.



*వినుకొండ నియోజకవర్గంలో వినుకొండ పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యాలయంలో అధికార పార్టీ తెలుగుదేశం, కాంగ్రెసు పార్టీ నుండి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ లోకి వలసలు వారిని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ లోకి ఆహ్వానించిన వినుకొండ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఇన్చార్జ్ బొల్లా బ్రహ్మనాయుడు*

## నూకాంబిక ట్రస్ట్ బోర్డుకు విడుదల

అనకాపల్లి : స్దానిక నూకాంబిక అమ్మవారి ఆలయ పాలకవర్గం నియమకానికి అవసరమైన నోటిఫికేషన్ విడుదలైంది. సుమారు ఎనిమిదేళ్ళ్లుగా శాశ్వత పాలకవర్గం నియామకం జరగలేదు. ఎట్టకేలకు ప్రభుత్వం శాశ్వత పాలకవర్గాన్ని నియమించేందుకు అవసరమైన నోటిఫికేషన్ విడుదలతో ఆశావాహుల్లో ఆశలు నెలకొన్నాయి. రానున్న 20 రోజుల్లో ఆశావాహులు ధరఖాస్తు చేసుకోవాలని, ఆలయ సహాయ కమీషనర్ సుజాత ఒక ప్రకటనలో కోరారు. ఈ ధరఖాస్తు అవసరమైన ఫారం నెంబరు 11 ను స్దానిక దేవాలయంలో తీసుకుని పూర్తి చేసి, కార్యనిర్వాహణాధికారికి అందజేయాలని విజ్ఞప్తి చేసారు.

# బస్సు పాస్‌లు పంపిణీ

భీమునిపట్నం : స్థానిక మహాత్మాగాంధీ ప్రాధమికోన్నత పాటశాల విద్యార్థిని, విద్యార్థులకు, మోడల్ స్కూల్ పాటశాల విద్యార్థిని, విద్యార్థులకు శుక్రవారం ఆంధ్రచైతన్య పార్టీ (ఎసిపి) అద్యక్షులు కంటుభుక్త రామానాయుడు ,కె.సునీత లు సుమారు వంద మంది కి బస్సు పాస్ లు అందజేశారు.

ఈ కార్యక్రమం లో పార్టీ అధికార ప్రతినిధి కంటుభుక్త.శ్రీనివాస్,ప్రధాన ఉపాధ్యాయులు టి.వి. సతీష్ కుమార్, ఉపాధ్యా యులు ఎం.ఎస్.మహేశ్వరరావు, పి.ప్రసన్న, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎఒబి నిర్వాసితులకు నిర్మాణ పనుల్లో ఉపాధి కల్పించాలి

యలమంచిలి రూరల్ : ఎన్ఎఒబి నిర్మాణంలో భూములు ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఉపాధి కల్పించాలనే యలమంచిలిలోగల ఎన్ఎఒబి(ఎస్‌డిసి) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కరరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్.రాము మాట్లాడుతూ ఎన్ఒఒబి నిర్మాణ పనుల్లో ఎన్అండ్‌టి నవయుగ, ఇతర కంపెనీలలో స్థానిక, నిర్వాసిత కార్మికులు డ్రైవర్లు, వెల్డర్లు, తాపీమేస్త్రిలుగా ఉన్నారన్నారు. వేతన కాదని ఇతర ప్రాంతాల నుండి తీసుకువచ్చి పనులు చేయించుకుంటున్నారన్నారు. దీంతో స్థానికులకు ఉపాధి లేకుండా పోతుందన్నారు. అధికార్లకు అనేక సార్లు కలిసినా రేవు, ఎల్లుండి అని వాయిదాలు వేస్తున్నారన్నారు.

వెంటనే ఎన్ఎఇబి నిర్మాణ పనుల్లో అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఒబి నాయకులు భాస్కరరావు, దేవుడు, గంగరాజు ఉన్నారు.

## మద్ది గోపాల కృష్ణా సేవలు స్మరణీయం

### నివాళులర్పించిన వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రా యూనివర్శిటీ రిజిస్ట్రార్‌గా, ఉపకులపతిగా విశిష్ట సేవలు అందించిన మద్ది గోపాల కృష్ణా రెడ్డి సేవలు స్మరణీయమని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ అర్ధశాస్త్ర విభాగం వద్ద మద్ది గోపాల కృష్ణా రెడ్డి వర్ధంతి పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ సుదీర్ఘ కాలం విశ్వవిద్యాలయంలో పరిపాలనా బాధ్యతలను ఆయన సమర్ధవంతంగా నిర్వహించారన్నారు. ఉద్యోగుల సంక్షేమం, విద్యార్థుల ప్రగతి లక్ష్యంగా ఆయన పనిచేసారన్నారు.

కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య కె.రామ మోహన రావు, ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, మద్ది గోపాల కృష్ణా రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీ కేడెట్ కార్ప్సు లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాఖపట్నం : సీ కేడెట్ కార్ప్సు , విశాఖపట్నం లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. దరఖాస్తు చేసే బాల బాలికలు ఆగస్టు 1 , 2006 నుంచి జులై 31 2008 మధ్య జన్మించి ఉండాలి. 5 వ తరగతి నుంచి 7 వ తరగతి మధ్య చదువుతూ ఉండాలి. దరఖాస్తులను ఐ ఎన్ ఎస్ సర్కార్ లో గల స్విమ్మింగ్ పూల్ వద్ద జులై 26 నుంచి 28 మధ్య ( ఉదయం 7 గంటల నుంచి 11 గంటల లోపు) తీసుకోవచ్చు. ఏదేని ధ్రువ పత్రం ( స్టడీ సర్టిఫికెట్, జన్మ ధ్రువపత్రం, ఆధార్ కార్డు) లను ఇచ్చి దరఖాస్తులను పొందవచ్చు. పూర్తి చేసిన దరఖాస్తులను జులై 29 లోగా అందించవలెను. ఆగస్టు 4 , 5 తేదీల్లో ప్రవేశానికి వ్రాత పరీక్ష, దేహదారుఢ్య పరీక్ష, మౌఖిక పరీక్ష ఆధారంగా ప్రవేశాలు కల్పించబడనున్నాయి. ఎంపికైన అభ్యర్థులకు సమాచారం ఆగస్టు 11 లోగా వారి చిరునామాకు పంపబడుతుంది. ఎంపికైన వారికి స్కాడ్ డ్రిల్ల్, రైఫిల్ డ్రిల్, రైఫిల్ షుటింగ్, స్విమ్మింగ్, బోట్ పుల్లింగ్, సెయిలింగ్, బ్యాండ్, సింఫనీ, రిగ్గింగ్, సీమన్షిప్ వంటివి ప్రతి ఆదివారం ఉదయం 7:30 గంటల నుంచి మధ్యాహ్నాం 12 గంటల వరకూ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. పాఠశాలల్లో మైదానాలు అందుబాటులో లేనందున, తగిన క్రీడాంశం నేర్చుకునే అవకాశం లేనందున, వారికి ఈ శిక్షణ అత్యంత ఉపయుక్తంగా ఉంటుందని నిర్వాహకులు తెలియచేస్తున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత



అనకాపల్లి :అనకాపల్లి నుండి చెన్నై తరలిస్తున్న గంజాయినీ అనకాపల్లి ఎక్సైజ్ అధికారులు చాకచక్యంగా వలపన్ని పట్టుకున్నారు. సుమారు 220 కేజీల గంజాయి ప్యాకెట్లను తరలిస్తుండగా, ఎక్సైజ్ సూపరిడెంట్ పరిధిలో టాస్క్ ఫోర్స్ టీము దాడులు జరిపి వీటిని స్వాదీనం చేసుకున్నారు. అంతేకాకుండా స్కార్ప్యో వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడుల్లో సిఐ కామేశ్వరరావు, ఎస్సైలు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# యూరప్‌లో సంస్కృతానికి ప్రాచుర్యం

### బల్గేరియా ఆచార్యురాలు మిలీనా బ్రొటీవా



ఆంధ్రవిశ్వవిద్యాలయం : యూరప్ దేశంలో సంస్కృతం, హిందీ భాషలను అధ్యయనం చేసేవారు, ఆసక్తి చూపేవారి సంఖ్య పెరుగుతోందని బల్గేరియాలోని యూనివర్సిటీ ఆఫ్ సోఫియా క్లాసికల్ ఈస్ట్ విభాగాధిపతి ఆచార్య మిలినా బ్రొటీవా అన్నారు. ఏయూ విదేశీ భాషల అధ్యయన విభాగం, లింగ్విస్టిక్స్ రీసెర్చ్ సొసైటీ సంయుక్తంగా శుక్రవారం ఉదయం విభాగంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాష సంస్కృతి అనే అంశంపై ప్రసంగించారు.

ప్రపంచ వ్యాప్తంగా మూడు వందలకు పైగా విశ్వవిద్యాలయాలు చరిత్ర అధ్యయన శాస్త్రాన్ని కలిగి ఉన్నాయన్నారు. వర్తమాన సమాజంలో జరుగుతున్న అంశాలపై లోతైన అవగాహనను భాష అందిస్తుందన్నారు. విద్యార్థులు విభిన్న భాషలను నేర్చుకునే ప్రయత్నం చేయాలని, తద్వారా విదేశాలను సందర్శించిన సమయంలో వారి సంస్కృతులను తెలుసుకోవడం సాధ్యపడుతుందన్నారు.

విదేశీ భాష అధ్యయన విభాగాధిపతి ఆచార్య డి.వి.ఆర్ మూర్తి మాట్లాడుతూ నేటి యువత మాతృభాషను విస్మరిస్తూ ఇతర భాషలను నేర్చుకోవడం లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. మాతృభాషపై పట్టు సాధిస్తే ఇతర భాషలను సులభంగా నేర్చుకోవడం సాధ్యపడుతుందన్నారు.

లింగ్విస్టిక్స్ రీసెర్చ్ సొసైటీ అద్యక్షురాలు డాక్టర్ కె.శాంతి, ఏయూసాఫ్ట్‌స్కిల్స్ ట్రైనర్ చల్లా క్రిష్ణవీర్ అభిషేక్, బి.వి.కె చైతన్య తదితరులు పాల్గొన్నారు.

### పార్టీ గెలుపుకు

# బూత్ కన్వీనర్లు, సభ్యులు కీలకం



భీమునిపట్నం : భీమిలి వై.సి.పి పట్టణ అధ్యక్షులు అక్కర మాని వెంకటరావు ఆధ్వర్యంలో భీమిలి పట్టణ 28.వార్డు ల బూత్ కన్వీనర్లు శిక్షణ తరగతులు కోసం సమావేశం ఏర్పాటు చేశారు.పార్టీ గెలుపుకు బూత్ కన్వీనర్లు,సభ్యులు కీలకమని వెంకటరావు అన్నారు.నియోజకవర్గ స్థాయిలో బూత్ కమిటీల సమావేశాలు ఈ నెల 18.వ తేదీన జరగనున్నాయని అన్నారు. ఈ సమావేశంలో పలువరు నాయ కులు మాట్లాడారు. ఈ కార్య క్రమంలో జిల్లా నాయ కులు, ఎస్.కరుణాకర్ రెడ్డి, అక్రరమాని మంగరాజు, చిల్ల గణేష్ రెడ్డి, శివరామకృష్ణ, వర్కింగ్ ప్రెసి డెంట్ జగ్గుపల్లి ప్రసాద్ , ఉప్పాడ నాగేశ్వరరావు ,ప్రధాన కార్యదర్శి లు జీరు వెంకటరెడ్డి, అల్లిపల్లి నర్సింగరావు ,రామసూరప్పడు, అనుబంధ సంఘాలు నాయకులు బింగి కిరణ్ రెడ్డి,పందిరి విజయ్,మరుపల్లి రాము, కదిరి యల్లాజి ,గుండాసి.మధు, అప్పలరాజు, పెద్ద యల్లజి, చేల్లూరి. గౌరీ నాయుడు,చిల్ల సూరిబాబు,వేణుగోపాల్ రెడ్డి, కొత్తయ్య రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంపాడ రమణ, తదితర నాయకులు కార్యకర్తలు కన్వీనర్లు పాల్గొన్నారు.

## 12 మంది వీఆర్వోలకు బదిలీ

రావికమతం : నర్సీపట్నం రెవెన్యూ పరిధిలోని రావి కమతం మండలం నుంచి 12 మంది వీఆర్వోలు బదిలీ అయినట్లు తహశీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 33 రెవెన్యూ గ్రామాలున్నాయన్నారు. ప్రస్తుతం 13 మంది వీఆర్వోలు పని చేస్తున్నారని తెలిపారు. వారిలో 12 మంది అనకాపల్లి, విశాఖ డివిజన్లకు బదిలీ అయ్యారన్నారు. ఆ రెండు డివిజన్‌ల నుంచి ఇక్కడికి తొమ్మిది మంది వీఆర్వోలు బదిలీపై వచ్చారని తహశీల్దార్ తెలిపారు.

భారత ప్రభుత్వం
సామాజిక న్యాయం & సాధికారత మంత్రిత్వ శాఖ
(సామాజిక న్యాయం & సాధికారత విభాగము)

**ఉద్యోగ ప్రకటన**

డా.అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రం, సామాజిక న్యాయం & సాధికారత విభాగము (డిఓఎస్‌జెఇ) వారు ఉప నియామకం స్వల్పకాల కాంట్రాక్టు సహా) ప్రాతిపదికన పే బాండ్ పిబి-4 (రూ. 37400 - 67000/- + జిపి రూ. 8700/-)లో అసోసియేట్ ప్రొఫెసర్ ఉద్యోగ ఖాళీను భర్తీ చేసేందుకు ప్రతిపాదించియున్నారు. దరఖాస్తుల స్వీకరణకు గడువు తేది ఎంప్లాయ్‌మెంట్ న్యూస్‌లో ప్రకటన తేది నుంచి 45 రోజులుగా నిర్ణయించబడింది.
వివరాలకై, డిఓఎస్‌జెఇ యొక్క అధికారిక వెబ్‌సైట్: www.socialjustice.nic.in లో ఉంచిన ఉద్యోగ ప్రకటనను చూడగలరు.

డైరక్టర్, డిఎఐసి

davp 38101/11/0036/1819

భారత ప్రభుత్వం
సామాజిక న్యాయం & సాధికారత మంత్రిత్వ శాఖ
(సామాజిక న్యాయం & సాధికారత విభాగము)

**ఖాళీల ప్రకటన**

సామాజిక న్యాయం & సాధికారత విభాగము షెడ్యూల్డ్ కులాల కొరకు జాతీయ కమీషన్‌లో డైరక్టరు, డిప్యూటీ డైరక్టరు మరియు అసిస్టెంట్ డైరక్టరు ఉద్యోగాలకై దరఖాస్తులు కోరుచున్నారు. ఈ ఉద్యోగాలకై వివరణాత్మక సూచనలు మంత్రిత్వ శాఖ యొక్క వెబ్‌సైట్: www.socialjustice.nic.in లో లభించును.

davp 38101/11/0034/1819

# విజయభాను

## సంపాదకీయం

### ప్రజాస్వామ్యం - దాని విలువ

పాకిస్థాన్‌లో సార్వత్రిక ఎన్నికలకు ఈ నెల 25న పోలింగ్ జరుగబోతున్నది. కానీ ఈ ఎన్నికల ఫలితాలు ఎట్లా ఉంటాయని కాదు, పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్యం నామమాత్రంగానైనా మిగులుతుందా అనే ఆందోళనే ప్రధానమైపోయింది. మాజీ ప్రధాని, అగ్రశ్రేణి రాజకీయనేత నవాజ్ షరీఫ్, ఆయన రాజకీయ వారసురాలైన కుమార్తె మరియం శుక్రవారం లండన్ నుంచి విమానంలో పాకిస్థాన్ చేరుకోగానే, వారిని అరెస్టు చేయడానికి రంగం సిద్ధమైంది. పాకిస్థాన్ గడ్డపై కాలుమోపగానే జైలుకు తరలించడానికి లాహోర్, ఇస్లామాబాద్ విమానాశ్రయాలలో హెలికాప్టర్లను సిద్ధంగా పెట్టినట్టు తెలుస్తున్నది. షరీఫ్ కుటుంబానికి ఆయువు పట్టు మాత్రమే కాకుండా, దేశ రాజకీయ కేంద్రమైన లాహోర్‌లో దిగాలనే షరీఫ్ కోరుకుంటారు. షరీఫ్ అభిమానులు ఆయనకు మద్దతుగా పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరుపుతారు కనుక ఆయనను ఇస్లామాబాద్‌లో దింపాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఇప్పటికే షరీఫ్ నాయకత్వంలోని పాకిస్థాన్ ముస్లిం లీగ్ (ఎన్) కార్యకర్తల నిర్బంధం భారీ ఎత్తున సాగుతున్నది. పాకిస్థాన్ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విచారణ కమిటీ ఈ నెల ఆరవ తేదీన అక్రమ ఆస్తులున్నాయనే ఆరోపణతో షరీఫ్‌కు పదేండ్లు, మరియంకు ఏడేండ్లు జైలు శిక్ష విధించింది. మరియం భర్త సఫ్దర్‌కు కూడా ఏడేండ్ల శిక్ష విధించింది. పాకిస్థాన్‌లో ప్రజాస్వామిక రాజకీయాలను బలహీనపరుచాలని సైన్యం తెరవెనుక పావులు కదుపుతున్నది. ఈ క్రమంలోనే షరీఫ్ కుటుంబాన్ని జైలుపాలు చేస్తున్నది. న్యాయస్థానం కూడా సైన్యం ఆదేశాల మేరకు వ్యవహరించడం పాకిస్థాన్‌లోని విషాద పరిస్థితికి అద్దం పడుతున్నది. పాకిస్థాన్‌లో భుట్టో కుటుంబం తరువాత షరీఫ్ రాజకీయాలకు ప్రధాన కేంద్రంగా మారారు. పాకిస్థాన్‌లోని సైన్యంతో సహా అన్ని రంగాలలో పంజాబీలదే పెత్తనం. పార్లమెంటులో 342 సీట్లుంటే, అందులో 183 పంజాబ్ రాష్ట్రానికి చెందినవే ఉంటాయి. కానీ భుట్టో కుటుంబం సింధ్ రాష్ట్రానికి చెందినది. కానీ షరీఫ్ పంజాబీ కావడం వల్ల సైన్యాన్ని గట్టిగా ఎదుర్కోగలుగుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని కోరుకునే మధ్యతరగతి వర్గం, అన్ని రంగాల్లోని ప్రముఖులు షరీఫ్‌కు మద్దతుగా నిలిచారు. నవాజ్‌షరీఫ్ ప్రధాని అయిన తర్వాత రాజకీయ వ్యవస్థ బలపడటం మొదలైంది. పాకిస్థాన్‌లో రాజకీయ నాయకులు సైన్యాన్ని ఎదిరించడం సాహసమే. అయితే షరీఫ్ తన పునాదిని బలపరుచుకుం టూ, ముషారఫ్‌పై విచారణ జరిపి శిక్షించేందుకు కూడా ప్రయత్నించారు. దీంతో సైన్యం షరీఫ్‌ను గద్దె దింపడం కోసం సుప్రీంకోర్టును ఉపయోగించుకున్నది. సుప్రీంకోర్టు నవాజ్ షరీఫ్‌పై విచారించడానికి ఏర్పాటుచేసిన కమిటీలో మాజీ సైనికాధికారులను, గూఢచార సంస్థ ఐఎస్ఐ మాజీ అధికారులను నియమించింది. దీన్నిబట్టి షరీఫ్‌పై తీర్పు ఇచ్చే బాధ్యతను సైన్యానికి అప్పగించిందనవచ్చు. గతేడాది జూలైలో న్యాయస్థానం షరీఫ్‌ను అవినీతి ఆరోపణలపై విచారించి ఆయనను ప్రధాని పదవికి అనర్హుడిగా ప్రకటించింది. ఇటీవల సుప్రీంకోర్టు ఆయన పదవులు చేపట్టకుండా జీవితకాలం అనర్హుడిగా తీర్పు ఇచ్చింది. అనేక విచారణల సందర్భంలో కూడా పదేపదే ఆయనను స్వయంగా హాజరుకావాలంటూ వేధించింది. మొత్తం షరీఫ్ కుటుంబాన్ని రాజకీయాలకు దూరంగా పెట్టాలనే ప్రయత్నం సాగుతున్నది. ఎన్నికల ప్రచారంలో నవా జ్ షరీఫ్ ఆయన కుమార్తె పాల్గొనలేని పరిస్థితిని సైన్యం కల్పించింది. షరీఫ్‌కు అనుకూలంగా వార్తలు ప్రచురించకుండా పత్రికలపై ఒత్తిడి తెస్తున్నది. కొంతకాలంగా పాత్రికేయులను బెదిరించడం, అపహరించడం పెద్ద ఎత్తున సాగుతున్నది. షరీఫ్‌ను, ఆయన కుమార్తెను అరెస్టు చేస్తే, వారు 25న పోలింగ్ నాటివరకు ప్రచారం చేయడం కూడా సాధ్యం కాదు. పాకిస్థాన్ జాతీయ రాజకీయాల్లో షరీఫ్ కుటుంబాన్ని మినహాయిస్తే మిగిలింది భుట్టో కుటుంబంతో పాటు మాజీ క్రికెట్ ఆటగాడు, పాకిస్థాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ నాయకుడు ఇమ్రాన్ ఖాన్. బెనజీర్ భుట్టో హత్య తరువాత ఆమె భర్త, కుమారుడు పార్టీని నడిపిస్తున్నప్పటికీ, రాజకీయంగా బలపడలేదు. లాహోర్‌లోని ఫక్తూన్ కుటుంబానికి చెందిన ఇమ్రాన్ ఖాన్ క్రికెట్ క్రీడాకారుడిగా పాకిస్థాన్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్నప్పటికీ, రాజకీయ నాయకుడిగా పెద్దగా రాణించలేక పోతున్నాడు. పాకిస్థాన్‌లో రాజకీయ వ్యవస్థను బలహీనపరుచాలని ప్రయత్నిస్తున్న సైన్యానికి, తీవ్రవాద శక్తులకు షరీఫ్ బలమైన ప్రతిఘటన ఇస్తున్నారు. షరీఫ్‌ను దెబ్బకొట్టడానికి మరో రాజకీయ పార్టీ అవసరమని భావించిన సైన్యం ఇమ్రాన్ ఖాన్‌ను ఎంచుకున్నది. ఈ ఎన్నికలలో జనాకర్షణ గల షరీఫ్ కానీ, ఆయన కుమార్తె మరియం కానీ ప్రచారం చేయలేకపోయారు. కానీ వారి అరెస్టు వల్ల ప్రజలలో షరీఫ్ కుటుంబం పట్ల సానుభూతి పెరుగవచ్చు.

# అధికారమే లక్ష్యంగా అమీత్ షా ముందడుగు..!

## తెలంగాణా విమోచన దినోత్సవంపై చర్చ

## హైదరాబాద్ లో అమీత్ షాకు స్వాగతం పలికిన శ్రీవర్ధన్ రెడ్డి

హైదరాబాద్ : హైదరాబాద్ పర్యటనకు వచ్చిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షాకు శుక్రవారం స్వాగతం పలికిన తెలంగాణ రాష్ట్ర విమోచన కమిటీ చైర్మన్ శ్రీవర్ధన్ రెడ్డి.

అమీత్ షా రాక వెనకున్న పార్టీ ఉద్దేశమేంటో శ్రీవర్ధన్ స్పష్టం చేశారు. 2019లో జరిగే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ జయభేరి మోగించాలని తెలంగాణ అధికార పీఠంపై కూర్చోవడమే తమ లక్ష్యమని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపు ఇవ్వనున్నట్టు తెలిపారు. దక్షిణాదిన బీజేపీ విస్తరణకు తెలంగాణనే నాయకత్వం వహించాలని ఆయన అన్నారు. తెలంగాణలో ప్రతి గ్రామానికీ బీజేపీ చేరేలా నేతలు, కార్యకర్తలు ఇప్పట్నుంచే శ్రమించాలని అమిత్ షా మార్గనిర్దేశం చేయనున్నట్టు తెలిపారు. 2014లో కేంద్రంలో అధికారంలోకి రావడానికి ఉత్తర, మధ్య భారతదేశ పాత్ర కీలకమైనదని.. 2019 ఎన్నికల్లో తూర్పు, దక్షిణ భారతదేశం బీజేపీని అధికార పీఠంపై కూర్చోబెట్టడానికి అండగా నిలవాలని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు రెండూ బీజేపీకి రెండు కళ్ళ లాంటివి అని అన్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం హైదరాబాద్ వచ్చిన షా వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీదే అధికారమని ధీమా వ్యక్తం చేశారు.

హైదరాబాద్ పర్యటనలో ఉన్న బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా శుక్రవారం శ్రీవర్ధన్ రెడ్డి కలిశారు. వీరిద్దరూ కలసి తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించుకున్నారు.

2019లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తుందన్న ఆశాభావాన్ని బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ విమోచన దినంగా నిర్వహిస్తామని చెప్పారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవ వల్లే హైదరాబాద్ విలీనం అయిందన్నారు.

తెలంగాణకు తాము మొదట్నుంచి కట్టుబడి ఉన్నామని చెప్పారు. తెలంగాణ ఏర్పాటుకు తొలి తీర్మానం చేసిన పార్టీ తమదేనన్నారు.

# నాలుగేళ్ల రాష్ట్ర ప్రగతిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

**చేసిన పనులను చెబుదాం - చేయాల్సిన పనులను పూర్తి చేద్దాం**

**ప్రజల్ని చైతన్యవంతులుగా చేస్తేనే కష్టానికి ఫలితం**

**కార్యకర్తలే 'దేశానికి' దిశా నిర్దేశకులు**

**నాయకత్వ లక్షణాలు పునికి పుచ్చుకోండి - 2019 విజయం తెలుగుదేశానిదే**

**తెలుగుదేశం పార్టీ నాయకత్వ శిక్షణ తరగతుల శిబిరంలో ఏపీ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా**

ఇబ్రహీంపట్నం :- ఆంధ్రప్రదేశ్ లో నాలుగేళ్ల పాటు జరిగిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, చేసిన పనులను చెప్పకుండా, చేయాల్సిన పనులను పూర్తి చేయకుండా ఫలితాలు రావని ఏపీ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఉద్బోదించారు. శుక్రవారం నాడు ఇబ్రహీంపట్నం వద్ద నిమ్రా కాలేజీ ప్రాంగణంలో జరిగిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నాయకత్వ శిక్షణ తరగతులలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాలుగేళ్లలో ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పథకాలను అమలు చేసిందని, అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేసిందని చెప్పారు. రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఒడిదుడుకుల తో ఉన్నా ఏ సంక్షేమ పథకానికీ డోకా లేకుండా అమలు చేస్తుందని తెలిపారు. ఒకపక్క ప్రజా రాజధాని మరోపక్క పోలవరం నిర్మాణం చేస్తూనే, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కాపు బ్రాహ్మణ సామాజిక వర్గాలకు కార్పోరేషన్లు ఏర్పాటుచేసి సంక్షేమ పథకాలకు బాధలు వేసిందని అన్నారు. రుణమాఫీ తోపాటు చంద్రన్న బీమా, పండుగ కానుకలు, పెళ్లి కానుకలను ఇలా అన్నింటినీ సమర్థవంతంగా నడిపిస్తున్నట్లు తెలిపారు. 2014లో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు మేరకు పింఛను అయిదురెట్లు పెంచటమే కాకుండా, డ్వాక్రా గ్రూపులకు రుణాలు, నిరుద్యోగ భృతి, అన్న క్యాంటిన్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 1100 ను ప్రవేశపెట్టి రాష్ట్రం నలుమూలల నుంచి వస్తున్న ఫిర్యాదులను ఫిర్యాదు లను నుంచి వస్తున్న ఫిర్యాదులను ఫిర్యాదులను ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. వీటన్నింటిని ప్రజలకు తెలియజెప్పకుండా, వారిని చైతన్యవంతుల్ని చేయకుండా ఉంటే కష్టానికి ఫలితం ఉండదని నొక్కి చెప్పారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే దిశా నిర్దేశకులు అని అని నిర్దేశకులు అని వారు లేకుండా తెలుగుదేశం పార్టీ జెండా ఎగరబోదని వివరించారు. కార్యకర్తలందరూ నాయకత్వ లక్షణాలను పుణికి పుచ్చుకుని, సుశిక్షితులైన 2019 సమరానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అకుంఠితదీక్షతో ధర్మ పోరాట దీక్ష చేస్తున్నారని, ఈ నెల 28వ తేదీన ఒంగోలులో మరో ధర్మ దీక్షకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. తుది ధర్మపోరాట దీక్షను కృష్ణా గుంటూరు జిల్లాల నడిబొడ్డు అమరావతిలో చేపట్టి అక్కడే ఎన్నికల సమర శంఖారావం పూరించి, మరోమారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నట్లు ఉద్వేగ భరితంగా ప్రసంగించారు. ఈనెల 16వ తేదీన గొల్లపూడిలో తాను గ్రామదర్శిని గ్రామ వికాసం కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు వివరించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశాలలో పోలింగ్ బూత్ కన్వీనర్ లందరికీ కేవలం వెయ్యి రూపాయలకు స్మార్ట్ ఫోన్లను అందజేయడం విశేషం.

ఈ కార్యక్రమంలో ఎంపి కేసినేని నాని ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు శిక్షణా తరగతుల ప్రాజెక్టు డైరెక్టర్ మాగంటి రూప తదితరులు పాల్గొన్నారు.




శివాజీపాలెంలో గల జివిఎంసి స్కూలు నందు గల పిల్లలకు ఎన్‌రిచ్ స్వచ్ఛంద సంస్థ మరియు నారా వారి ఆధ్వర్యంలో పిల్లలకు పుస్తకాల పంపిణీ. ముఖ్య అతిధిగా పాల్గొన్న పి. రంగాచారి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తయారవ్వడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమయం కవి

### 'అబ్బా! లేవండి'


ఆ :- తిత్తెదో!... పప్పెదో!
తెలియని నువ్వు - ఎలా ఎలుకుంటాను నిన్ను
ఎం చూసి వరిస్తాను నిన్ను - చెప్పు బావా!
తప్పైతే చంప మీద కొట్టు బావా!
ఎవరో ! ఎత్తుకుపోతారులే నన్ను-
అ : ఎలా మరి - ఎలా మరి
అలా అనకు మరి - మరి
ఎవడే ఎత్తుకుపోయేది; నేనుండగ నిన్ను
అంత వరకు ఆగాలే
ఎగాలి లేకుండా!
చూడాలి ఒక చూపు - నీ చూపు నా పైనే!
ఊపాలి - ఒక ఊపు - నా ఉయ్యాలివి నువ్వే!
ఆ : ఫల్లమెదో... మెట్టెదో!
పుట్టెదో - గట్టెదో!
కొండేదో! - కూనేదో!
వ్యవసాయ క్షేత్రంలో
మట్టిని బురద చేసి
నాట్లు నాటడమెలనో తెలియని నిన్ను.... ॥తిత్తెదో॥
అ :- ఎలా మరి - ఎలా మరి
--------------------
ఆ : ఉద్యోగం లేదు - సద్యోగం లేదు
వ్యాపారం రాదు - వ్యవహారం లేదు
దొంగతనం రాదు - దొరతనం లేదు... ॥తిత్తెదో॥
ఆ : మూహూర్తమున్నదని - తుమ్ములాగవు
దొరగారోస్తారని - ట్రైన్ ఆగదు
బాహు బందింట్లో - బందించుట తప్పు బావా!
అంతవరకు ఆగాలి - ఎగాలి లేకుండా!
అబ్బా!... లే బావా!... ॥తిత్తెదో॥

...కవితా రచన
యల్:సిద్ధు
సెల్ నెం: 6301658060

# పంచాంగం

మాసం : నిజ జ్యేష్ట ; తిథి : ఆషాడ శుద్ధ పాడ్యమి ఉ.6.29; విదియ రా.తె.4.09; పుష్యమి రా.7.24; ఉ.శే.వ.6.01వ | శనివారం 14-07-2018

**మేషం** : ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. పారిశ్రామిక రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయట పడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయా లకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. **వృషభం** :పారిశ్రామిక రంగాల వారికి కార్మికులతో సత్సంబంధాలు నెలకొంటాయి. క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశాజనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టు దల చోటు చేసుకుంటాయి. **మిథునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారాలకు అనుకూలం. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయాసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివాహితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తుతాయి. **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగస్తులు పై అధికారులను మెప్పిస్తారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు అను కూలిస్తాయి. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. **సింహం** :నిరు ద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టు కుంటారు. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. **కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలోచనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశిం చినంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవకాశాలు లభిస్తాయి. **తుల** : ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహా రాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. **వృశ్చికం** :ఆలయాలను సంద ర్శిస్తారు. బంధు వులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఆత్మీయుల కలయిక సంతోషం కలిగిస్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవ హారం నిమిత్తం న్యాయవాదులతో సంప్రదింపులు జరుపుతారు. గృహంలో ఒక శుభకార్యానికి అనువైన పరిస్థితులు నెలకొంటాయి.



# సువర్ణముఖీ నదీ తీరమున వెలసిన శ్రీకాళహస్తీశ్వరుడు

సువర్ణముఖీ నదీ తీరమున వెలసిన ఈ స్వామి శ్రీకాళహస్తీశ్వరుడు. స్వయంభువు లింగము, లింగమునకెదురుగా వున్న దీపము లింగము నుండి వచ్చు గాలికి రెపరెపలాడును. శ్రీకాళహస్తిని దక్షిణ కాశీ అని అంటారు. ఇక్కడి అమ్మవారు జ్ఞానప్రసూనాంబ, అంబాత్రయములలో ఒకరు. శివలింగము ఇక్కడ వర్తులాకారము వలె గాక చతురస్రముగ వుంటుంది. ఇది కార్తీకమాసంలో తప్పక సందర్శించవలసిన క్షేత్రం...

స్థల పురాణాల ప్రకారం ఇది బ్రహ్మకు జ్ఞానమును ప్రసాదించిన ప్రదేశం. వశిష్ఠుడు, సాలెపురుగు, పాము, ఏనుగు, బోయడు అయిన తిన్నడు (కన్నప్ప), వేశ్య కన్యలు, యాదవ రాజు, శ్రీ కాళహస్తీశ్వర మాహాత్మం వ్రాసిన దూర్జటి) వంటి వారి కథలు ఈ క్షేత్ర మహాత్మ్యంతో పెనవేసుకొని ఉన్నాయి.

కన్నప్ప అనే వేటగాడు నిత్యం స్వామిని కొలుస్తుండేవాడు . అతని భక్తిని పరీక్షించడానికి స్వామి ఒకరోజు తన కంటినుండి నెత్తురు కార్చేడట. వెం టనే కన్నప్ప తన కన్ను పీకి స్వామి కంటికి అమర్చాడట. అప్పుడు స్వామి రెండవకంటి నుండి కూడ నెత్తురు కారటం మొదలయింది. భక్తుడె%న కన్నప్ప సందేహించకుండా తన రెండవకన్ను కూడా పీకి స్వామికి అమ ర్చాడు. స్వామి ప్రత్యక్షమె% భక్తుడె%న కన్నప్పని కరుణించి ముక్తి ప్రసాదిం చాడు. ఈ దేవాలయము చాలా పెద్దది, పై కప్పుపై రంగులతో చిత్రించిన అనేకములయిన చిత్రములు వున్నాయి. మణికుండేశ్వరాఖ్య అనే మంది రమువున్నది. కాశీ క్షేత్రములో వలె ఇక్కడ చనిపాయే వారికి పరమశివుడు ఓంకార మంత్రమును, తారక మంత్రమును ఉపదేశించి మోక్షము ఇచ్చునని భక్తుల నమ్మకము. పాతాళ విఘ్నేశ్వరాలయం: దేవాలయ ప్రాంతములోనే పాతాళ విఘ్నేశ్వరాలయము కలదు. దేవాలయమునకు సమీప ములోగల కొండపై భక్త కన్నప్పకి చిన్న ఆలయము నిర్మించారు. శ్రీకాళహస్తీశ్వరాలయము రాజగోపురము యొక్క సింహద్వా రము దక్షిణాభిముఖము. స్వామి వారు ఉత్తరాభిముఖులె% వుంటారు. ఆదిశంకరులు ఇక్కడ శ్రీ చక్రము స్థాపించారు. ఈ క్షేత్రమునకు గల ఇతర నామములు దక్షిణకె%లాసమనియు, సత్య మహా భాస్కరక్షేత్రమనియు, సద్యోముక్తిక్షేత్రమనియు, శివానం దైక నిలయమనియు పేర్కొనటం జరిగింది. మహా శివరాత్రినాడు ఇక్కడ బ్రహ్మాండమైన ఉత్సవం జరుగుతుంది.నాలుగు దిక్కుల దేవుళ్ళు: గుడి గర్భాలయంలోని శ్రీకాళ హస్తీ శ్వర, జ్ఞాన ప్రసూనాంబ విగ్రహాలు. శ్రీకాళహస్తీశ్వర ఆలయం నిర్మాణంలో ఒక ప్రత్యేకత ఉంది. ఇక్కడ వినాయ కుడు, శ్రీకాళహస్తీ శ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, దక్షిణా మూర్తి ఒక్కొక్కరు ఒక్కొక్క దిక్కునకు అభిముఖులె% ఉన్నారు. ఆలయ దర్శనం ద్వారా చతుర్విధ పురుషార్థ సిద్ధి లభిస్తుందనడానికి ఇది సూచన అని భక్తుల విశ్వాసం. పాతాళ

## సంకీర్తన

గణపతి ఉత్తరాభి ముఖునిగాను, జ్ఞాన ప్రసూనాంబ తూర్పు ముఖం గాను, కాళ హస్తీశ్వరుడు పశ్చిమ ముఖంగాను దక్షిణామూర్తి దక్షిణ ముఖం (మహా ద్వారం ఎదురు)గాను ఉన్నారు. కాళహస్తిలోని శివలింగం పంచ లింగాలలో వాయులింగంగా ప్రసిద్ధి చెందింది. (కంచి ఏకాంబరేశ్వరుడు పృఎథ్వీలిం గము, శ్రీరంగం వద్ద జంబుకేశ్వరుడు జలలిం గము, అరుణాచలంలో తేజోలింగము, చిదం బరంలో ఆకాశలింగము). స్వామి వాయుతత్వ రూపానికి నిదర్శనంగా గర్భగుడిలోని కుడివైపున ఉన్న రెండు దీపాలు ఎప్పుడూ చలిస్తూ ఉంటా యని చెబుతారు. రాహు కేతు క్షేత్రమని ప్రసిద్ధి పొందింది. పుత్ర శోకానికి గురైన వశిష్ట మహర్షికి పరమేశ్వరుడు పంచ ముఖ నాగలింగేశ్వరునిగా దర్శన మిచ్చాడట. ఈ నాగరూపమునే బ్రహ్మ దేవుడు కూడా అర్చించాడట. ఈ నాగరూపం కారణంగా ఈ క్షేత్రానికి రాహు కేతు క్షేత్రము అని పేరు వచ్చింది. సర్ప దోషము, రాహు కేతు గ్రహ దోషాలనుండి నివారణ కోసం ఈ స్వామిని పూజిస్తారు.







ఈనెల 7,8,9వ తేదీలలో విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర పెసాపాలో పోటీలలో, జిల్లా క్రీడాకారులు సీనియర్ విభాగాలలో వై.దిలీప్‌కుమార్, ఎ.కిషోర్, బి.ప్రశాంత్, కె.పైడిరాజు, జి.అశోక్, జి.మేఘన, సబ్ జూనియర్ విభాగంలో ఎస్.ఉమామహేశ్వరి తృతీయస్థానం సాధించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పి.నూకరాజు, సలహాదారులు దానయ్య, కె.పైడిరాజు, పెసాపాలో అసోసియేషన్ కార్యదర్శి సి.హెచ్.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా సీతారాముల కళ్యాణం



విజయనగరం : ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం శ్రీమద్రామయణ ప్రాంగణం శ్రీరామనారాయణంలో సీతారాముల కళ్యాణం కన్నులపండువగా జరిగింది. పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం 7 గంటలకు స్నపనం, అభిషేకం నిర్వహించారు. అనంతరం ఉదయం 10 గంటలకు దేవాలయం అర్చకులు చాణక్య, అనిల్, శ్రీహర్షల ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ సీతారాముల కళ్యాణాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో ఎన్‌సిఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, ఆలయ పరిపాలనాధికారి ఉమామహేశ్వరరావు, ఎంవి రమణ, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ధాన్యలక్ష్మికి ప్రత్యేక పూజలు



విజయనగరం : ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువైయున్న అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధాన్యలక్ష్మికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం దేవాలయం ప్రధాన అర్చకులు అంపోలు నరసింహాచార్యులు, చామర్తి రమేష్‌ల ఆధ్వర్యంలో వేద మంత్రాల నడుమ ధాన్యలక్ష్మీదేవికి స్నపనము, పంచామృతాభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈఉత్సవంలో దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, నీరజ, సతీష్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

### ప్రత్యేకహోదా తెచ్చేది

## ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమవుతుంది

మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గండి సన్నిబాబు



సబ్బవరం: ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెచ్చేది ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవు తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గండి సన్నిబాబు పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం విజయభాను విలేకరితో మాట్లాడుతూ ప్రత్యేక హోదా తెచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ కాని రాష్ట్రంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం కాని రాష్ట్రానికి ప్రత్యేక హోదా తేలేకపోయారని, నాలుగు సంవత్సరాలు టీడీపీ వారు బీజేపీతో లాలూచీ పడి ప్రత్యేక హోదా గురించి మరిచిపోయారని, నేడు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు ఇవ్వలేదని రాద్ధాంతం చేస్తుందని ఎద్దేవి చేశారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే రైతు రుణమాఫీ చేస్తుందన్నారు. మా నాయకుడు, కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రాహూల్‌గాంధీ,మన ఆంధ్ర రాష్ట్ర రైతులకు రుణమాఫీ కింద రూ.2లక్షలు అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తారని అన్నారు.

# జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రను విజయవంతం చేయాలి

## వైసీపీనేత అన్నంరెడ్డి అధీప్‌రాజ్



సమావేశంలో మాట్లాడుతున్న అన్నంరెడ్డి అధీప్‌రాజ్

సబ్బవరం: జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రను విజయవంతం చేయా లని వైసీపీ కార్యకర్తలకు వైసీపీనేత పెందుర్తి సమన్వయ కర్త అన్నంరెడ్డి అధీప్‌రాజ్ పిలుపునిచ్చారు. మండలం లోని నారపాతు గ్రామంలో బూత్ కమిటీలు సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జగన్ మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని కార్య కర్తలకు పిలుపు నిచ్చారు. క్షేత్రస్థాయి నుంచి వైసీపీపార్టీని పటిష్ట పరిచి త్వరలో జరగబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కార్యక్త లందరూ సైనికుల్లా పనిచేయాలని కోరారు. నేడు జరుగుతున్న అవినీతి ప్రభుత్వాన్ని అంతమొందించాలని ప్రజలను కోరారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకపోగా యింకా ప్రజలకు అది చేస్తాం, ఇది చేస్తామని ఎన్నో వాగ్ధానాలు ఇస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కొటాన రాము, జిల్లా అధికార ప్రతినిధి వనం అచ్చింనాయుడు, తుంపాల అప్పారావు, గొర్లె నూకరాజు, దేముడు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నడక ఆరోగ్య దీపిక : డాక్టర్ ఎ.ఎస్ ప్రకాశరావు




విజయనగరం: నడక ఆరోగ్య దీపిక అని వాకర్స్ ఇంటర్నేషనల్ రీజనల్ ఛైర్మన్ డాక్టర్ ఎ ఎస్ ప్రకాశరావు అన్నారు. తోష్ణీవాలా జయంతిని పురస్కరించుకుని శ్రీసాయికృష్ణా వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రతీ రోజూ నడవడం వలన మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ముందుగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎలయన్స్‌క్లబ్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్‌తో కలసి ఎ.ఎస్. ప్రకాశరావు, డిప్యూటీ గవర్నర్ యడ్ల గణేష్, క్లబ్ అధ్యక్షులు త్యాడ రామకృష్ణలు తోష్ణీవాలా చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన నడక పోటీల్లో 60 సం॥లు పైబడిన విభాగంలో డి.రాములు, బి.అప్పలరాము, జి.పెంటం నాయుడు, 50 నుండి 60 సం॥ విభాగంలో పిన్నింటి సూర్యనారాయణ, వి ఎస్ శాంతమూర్తి, ఎం అప్పలనాయుడు, 40 సం॥ లోపు విభాగంలో ఆర్ వెంకటరావు, కోరాడ రమణ, ములగ శ్రీనివాస రావులు విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి సి.హెచ్.రమణ, పూర్వ అధ్యక్షులు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# గంటాను విమర్శించే స్థాయి జనసేన కార్యకర్త శివశంకర్ కు లేదు



భీమునిపట్నం : స్థానిక గంటా క్యాంపు కార్యాలయం లో భీమిలి టి.డి.పి డివిజన్ అత్యవసర సమావేశం.ఈ సమావేశం లో భీమిలి డివిజన్ టి.డి.పి. అద్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు ను విమర్శించే హక్కు జనసేన కార్యకర్త శివశంకర్ కు లేదని టి.డి.పి నాయకులు కార్యకర్తలు త్రీవంగా ఖండించారు.కేవలం స్వలాబం కోసమే జనసేన పార్టీ పంచన చేరిన అవినీతి ఉద్యోగి వైన నీవు ప్రజలకు సేవచేయడం లో ఒక మార్కును సాధించిన నేత గంటాను విమర్శించడం సరికాదని అన్నారు.ఉద్యోగిగా ఉన్నప్పుడు లంచాలు తిని వడ్డీలకు అప్పు ఇచ్చి జలగలా పీడించిన నీకు మంత్రి గంటాను విమర్శించే స్థాయి నీకు లేదని,స్థాయి మరచి మాట్లాడడం మంచిదికాదని,జ్యూట్ మిల్లు విషయము లో మంత్రి గంటా శ్రీనివాసరావు చొరవ తీసుకొని నాలుగు సారులు మిల్లు యజమాని తో సంప్రదింపులు కార్మిక సంఘ నాయుకుల సమక్షములో చర్చలు జరిపించి పదకొండో అంశాలలో ఏడు అంశాలుకు ఒప్పదం కుదిర్చారని మిగిలిన నాలుగు అంశాలు కూడా పరిష్కార మార్గం లో ఉన్నాయని.అటువంటి నా యువకుని విమర్శించడడం హాస్యాస్పదం అని అన్నారు.ఈ సమావేశంలో కార్యదర్శి గొలగాని నరేంద్ర కుమార్, ఉపాద్యక్షులు పి.యోగి, నాయుకులు కనకల అప్పలనాయుడు,గిడుతూరి శ్రీనివాసరావు, మారోజు సంజీవ్, దాసరి.వెంకటేష్ ,కె.అప్పన్న,జి.పోలిరాజు కామేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోటి మందితో మానవహారం గోడపత్రిక ఆవిష్కరణ




నర్సీపట్నం : ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలుకై 2018 జులై 25న కోటి మందితో మానవహారం గోడపత్రికను విద్యార్థి యువజన సంఘాలు జేఏసి ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జేఏసి కన్వీనర్ జి.ఫణీంద్రకుమార్, జి.రాధాకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక తరగతి హోదా ఇవ్వాలన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ నిధులు కేటాయించాలన్నారు. గిరిజన, సెంట్రల్, మైనింగ్ యూనివర్శిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలని, విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు చేయాలన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని సూచించారు. జాతీయ వైద్య సంస్థలు ఏర్పాటు చేసి వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పోలవరం, రాజధాని నిర్మాణం కోసం నిధులు విడుదల చేయాలని, 2014-2015 సంవత్సరం రెవెన్యూలోటు బడ్జెట్‌ను కేంద్రం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 25న జరిగే కోటి మంది మానవహారంలో విద్యార్థి, యువ జనులు పాల్గని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం జేఏసి నాయకులు జి.హరీష్, ఐ.కాశీ, జె.నానిబాబు, ఆర్.ధనుష్, ఆర్.పవన్‌కుమార్, ఎ.సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

# కర్ణాటక సంగీత శిక్షణ



కర్ణాటక సంగీత శిక్షణ కార్యక్రమ దృశ్యం

విజయనగరం : కర్ణాటక సంగీతంపై రాగం,,,తానం..పల్లవి అనే అంశంపై రెండు రోజులు శిక్షణా శిబిరం నిర్వహించామని ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ అనురాధా పరశురాం తెలిపారు. ఈ శిక్షణ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ప్రొఫసర్ (తిరుపతి) డా.ద్వారం వి.జె.లక్ష్మి నిర్వహించారని తెలిపారు.

## ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

నేను ఈ దిగువ అడ్రస్‌లో నివసిస్తూయున్నాను. నేను తే 26-05-2018దిన దిగువ తెలిపిన వివరాలు గల ఒరిజినల్ డాక్యుమెంట్ జెరాక్స్ తీయించు నిమిత్తం ఏయూ సెంటర్, అవుట్‌గేట్ దగ్గర జెరాక్స్ షాప్‌నకు తీసుకొని వెళ్లగా, అప్పటినుంచి కనిపించకుండా పోయినది. కావున ఎవరికైనా దొరికినట్లయితే దిగువ అడ్రస్‌కు అందజేయగలరని కోరుతున్నాము.

వివరాలు :-

**Original Registered sale deed document No.4262/2006 in the favour of Pamidimukkala Suja Ramana, W/o.Dr.P.V.Ramana, dtd 17-08-2006, Registered at Anakapalli sub-Registrar Office, Visakhapatnam District.**

Pamidimukkala Suja Ramana
W/o.Dr.P.V.Ramana
Flat No.17, Hasta Apts,
Kirlampudi Layout,
Visakhapatnam
Present R/at D.No.D-5B,
Tarakarama Nagar, VUDA
GITAM College View Rushikonda
Visakhapatnam - 530045,
Cell : 9908036235

# పరవాడలో చంద్రన్నబీమా పంపిణీ



పరవాడ: మండల కేంద్రమైన పరవాడలో శుక్రవారము వర్రి అప్పారావు అనే వ్యక్తి అనారోగ్యము కారణంగా మృతి చెందారు. దహన ఖర్చులునిమిత్తముఅయనబార్య వర్రిలక్ష్మికి ఐదువేలు రూపాయాలు చంద్రన్న బీమాను పరవాడ సర్పంచ్ చుక్క రాము నాయుడు, మండల టిడిపి ప్రదాన కార్యదర్శి పైల రామ చంద్రరావు,జన్మభూమికమిటిమెంబర్ రెడ్డిశ్రీనువాసురావు చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గెడ్డం వెంకట లక్ష్మి, పోతలరమాదేవి తదితరులు పాల్గొన్నారు. మిగతా లక్ష తొంభైఐదువేలు రూపాయాలు బ్యాంక్ అకౌంట్‌లో జమ చేస్తా మని బీమామిత్ర హేసురత్నం తెలిపారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



సబ్బవరం: మండలంలోని అసకపల్లి పంచాయితీ శివారు ప్రాంతమైన ఎరుకునాయుడుపాలెం గ్రామంలో వున్న ఎస్‌విఎల్ లే అవుట్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహంను పోలీసులు శుక్రవారం గుర్తించారు. చనిపోయిన వ్యక్తి సుమారుగా 30 సంవత్సరంలు వుండవచ్చు అని పోలీసులు తెలిపారు. చనిపోయి సుమారుగా మూడు, నాలుగు రోజులు గడిచినట్లు తెలుస్తోంది. చనిపోయిన వ్యక్తి షార్ట్, టీషర్ట్ ధరించి వున్నాడు. స్థానిక వ్యక్తి కాకపోవచ్చు అని వ్యక్తిగత గొడవలు దృష్ట్యా ఎవరైనా చంపి ఇక్కడ పడేయవచ్చు అని స్థానిక పోలీసులు అనుమానిస్తున్నారు. డాగ్‌స్క్వాడ్ తీసుకొచ్చి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ముఖ్యమంత్రి సమావేశంలో పాల్గొన్న జిల్లా నేతలు



విజయనగరం : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం తన క్యాంప్ కార్యాలయంలో నియోజక వర్గాల వారీగా నిర్వహించిన సమావేశంలో పలువురు జిల్లా నేతలు పాల్గొన్నారు. జిల్లా మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, సంధ్యారాణి,ఎమ్మెల్యేలు మీసాల గీత, కిమిడి మృణాళిని, డా.కె.ఎ.నాయుడు, కోళ్ల లలితకుమారి, పతివాడ నారాయణ స్వామి నాయుడు, బొబ్బిలి చిరంజీవులు, జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు మహంతి చిన్నంనాయుడు, ఐవిపి రాజు, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు శోభా హైమావతి, ఎస్ఎన్ఎం రాజు, కరణం శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ప్రకటన

ఎల్‌జీఆర్ ఇంటి పట్టా పడిపోయింది. యానాం సావిత్రినగర్‌కు చెందిన కొప్పాడి కామేశ్వరరావు S/o. సత్యరాజుకు చెందిన ఎల్‌జీఆర్ ఇంటి పట్టా నెం. 211/93-94 పడిపోయింది. ఈ నెల 7వ తేదీన సావిత్రినగర్‌లోని ఇంటివద్ద నుండి ఆఫీస్ నిమిత్తం మోటారు వాహనంపై యానాం వస్తుండగా కురసంపేట జంక్షన్ ప్రధాన రోడ్డు మార్గంలో పడిపోయింది. ఇది ఎవరికైనా దొరికినయెడల ఈ క్రింది చిరునామాకు తెలియగోరుచున్నాం.

కొప్పాడి కామేశ్వరరావు,
S/o. సత్యరావు,
డోర్ నెం. 5-10-023,
సావిత్రినగర్, యానాం,
సెల్ నెంబర్ : 8374672644.

### In the Court of Prl Junior Civil Judge at Avanigadda

**E.P.61/2017 in OS 22/2016**

**Between :** ఆదూరి శంఖపాణి ...DHR
**And**
చోరగూడి సుధ, D/o. సత్యనారాయణ ప్రసాద్, 30 yrs,
2-35, 2వలైను, ద్వారకానగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్
...2వ JDR

పై నంబరు EPలో చనిపోయిన చోరగూడి సత్యన్నారాయణ ప్రసాద్ గారి Death benefits ను జప్తు చేయవలసిందిగా DHR, EP దాఖలు చేసియున్నారు. సదరు E.Pలో 2వ JDR కు Notice నిమిత్తం **ది.17-07-2018న** వాయిదా అయి వున్నది. కావున పై కోర్టు యందు **ది.17-07-2018న ఉ॥ 10-30 గం॥లకు** హాజరై అభ్యంతరములు తెలుపుగలరు. లేనియెడల పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్మానించుదురు.

నరహరిశెట్టి ఈశ్వరరావు
M.A, B.com,B.L
న్యాయవాది
అవనిగడ్డ-521121
సెల్ నెం: 9848096220

అవనిగడ్డ
09-07-2018

### రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలలో
## ప్రశాంతి పాలిటెక్నిక్ విద్యార్థినులు



అచ్యుతాపురం: రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలలో జిల్లా తరుపున ప్రశాంతి పాలిటెక్నిక్ విద్యార్థినులు ప్రాతినిధ్యం వహించడం అభినందనీయమని ఎంపిపి రాజా రమేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన ప్రశాంతి పాలిటెక్నిక్ విద్యార్థినులు మేనక, గాయత్రిలను అభినందిస్తూ యూనిఫామ్‌ను అందచేశారు. ఈ విద్యార్థినులు ఈ నెల 14, 15 తేదీలలో మచిలీపట్నంలో జరుగు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని ప్రశాంతి విద్యాసంస్థల చైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో జంగులూరు సర్పంచ్ లాలం నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## యద్ధేచ్ఛగా ప్రభుత్వ భూములలో రొయ్యలసాగు

యానాం : మెట్టకూరు అనుకొని ఉన్న కోరంగి నదీపాయి వెంబడి ఉన్న ప్రభుత్వ ఆక్రమ భూమాలలో యద్ధేచ్ఛగా రొయ్యలసాగు చేస్తున్నారు. గణపతి నగర్ బ్రిడ్జివద్ద నుండి నీలపల్లి యానాం బ్రిడ్జి వరకు నదీపాయి పొడవున్న ఉన్న ప్రభుత్వ ఆక్రమణ భూమలలో ఎటువంటి సాగు చేయవద్దని అధికారులు హెచ్చరికలు జారీచేసినప్పటికీ ఆక్రమదారులు రొయ్యల సాగు చేసుకుంటున్నారు. కొందరు ఆక్రమణదారుల అయితే ఏటుగట్టును అనుకుని ఉన్న మట్టిని తవ్వివేసి నదీపాయి పక్కన రొయ్యుల చెరువు గట్టు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలుచేయగా తాళ్లరేవు తహశీల్దారు మత్స్యశాఖ అధికారులు ఆ పనులు నిలిపివేశారు. యానాం సంబంధించిన ఏ ఒక్క అధికారి ఆ ప్రాంతంలో జరుగుతున్న వ్యవహారాలను పట్టించుకోకుండా వదిలివేయడంవలన వారి ఇష్టారాజ్యంగా రొయ్యల సాగు చేస్తున్నారు. ఈ వ్యవహారంపై అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళగా దవళేశ్వరం ఇరిగేషన్ అధికారుల అదేశాల మేరకు అ పనులు నిలిపివేయాలని రెవెన్యూ శాఖ ద్వారా సంబంధితులకు చెప్పడం జరిగిందన్నారు. ఆ భూములలో ఎటువంటి సాగుచేసిన వాటిని ధ్వంసం చేయడం జరుగుతుందని అధికారులు హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ సాగుచేసే చెరువుల వద్దకు అధికారులు వెళ్ళకపోవడం వలన ఆక్వాసాగు దారులకు అధికారులు ఏమీ చేయలేరని వారు పనులు చేసుకుపోతున్నారని స్థానికులు ఆరోపించారు. ఇంత జరుగుతున్న ఇప్పటివరకు ఈ ఆక్రమణ దారులను పిలిచి మాట్లాడిన పాపాన పోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏటిగట్టుకు తూట్లు పొడుస్తున్నవారిపై ఎందుకు కేసులు నమోదు చేయలేదని తాళ్లరేవు తాహశీల్దారు లోధాజోసఫ్‌ను వివరణ అడుగగా దవళేశ్వరం ఇరిగేషన్ అధికారులు యానాం రెవెన్యూ అధికారుల దీనిపై చర్యలు తీసుకోవలసిఉందని యానాంకు సంబంధించిన భూభాగంలో మేము జోక్యం చేసుకోమన్నారు. ఒకవేళ సహకారం కోరితే సహకరించడానికి సిద్దంగా ఉన్నామన్నారు.

## అంటు వ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



రావులపాలెం : మండల పరిధి గోపాలపురం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద అధ్యక్షులు వానపల్లి త్రిమూర్తులు, కన్వీనర్ డా॥ శివాజీల అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భముగా ఆసుపత్రి ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. అదేవిధంగా అభివృద్ధి కమిటీ నిధులు వినియోగం, ఆసుపత్రిలో నీటి సరఫరా, మరమ్మత్తులు, ఎలక్ట్రికల్ పునరుద్దరణ, వర్షాల కారణంగా అంటువ్యాధులు ప్రభలకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలుపై సమావేశంలో చర్చించారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దారు జి. వెంకటేశ్వర రాజు, పోలవరపు శ్రీనివాస్, వైద్యాధికారిణి యం. శైలజారాణి, హెల్త్ ఎడ్యుకేటర్ కె. ప్రభాకరరెడ్డి, సూపర్‌వైజర్ రుద్రరాజు, ఝాన్సీ, విజయలక్ష్మి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంజరంలో నేత్ర వైద్య శిబిరం

తాళ్లరేవు: వాసవిక్లబ్ ఆధ్వర్యంలో శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఇంజిరంలో ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు చిన్నసెట్టి సత్యనారాయణ ప్రారంభించారు. వైద్యులు రామకృష్ణ వర్మ పర్యవేక్షణలో 90 మందికి పరీక్షలు నిర్వహించారు. 35 మందికి శస్త్రచికిత్సలు చేసేందుకు ప్రత్యేక బస్సులో కాకినాడలోని కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో సింగం శెట్టి నాగ సూర్యనారాయణ, ఒక్కలగడ్డ బోరయ్య, వైద్య సిబ్బంది భవాని, రాజ్యలక్ష్మీ, తానిత, తదితరులు పాల్గొన్నారు.

## ఆచూకి ప్రకటన



విశాఖపట్నం : మహారాష్ట్ర రాష్ట్రంలో చందాపూర్ జిల్లా బాలల సంరక్షణ విభాగం వారికి 3-4 సంవత్సరాల మధ్య వయస్సు గల తెలుగు అబ్బాయి దొరికాడు. ఆ అబ్బాయి బంధువులు గురించి అక్కడ వెతికారు. మహారాష్ట్ర మరియు తెలంగాణా రాష్టాలలో ఏప్రిల్ 28వ తేదీన పత్రికా ప్రకటన ఇచ్చినారు. ఈ అబ్బాయి ఆంధ్రప్రదేశ్ రాష్టానికి చెందినవాడు అయిఉండవచ్చు. మహారాష్ట్ర, చందాపూర్ జిల్లా బాలల సంరక్షణ విభాగం వారు విశాఖపట్నంలో కూడా పత్రికా ప్రకటన ఇవ్వమన్నారు. ఇందుమూలంగా పత్రిక ప్రకటన ద్వారా బాబుకు సంబంధించిన కుటుంబ సభ్యులు గుర్తిస్తారని తెలియజేస్తున్నాము. బాబుకు సంబంధించిన కుటుంబ సభ్యులు ఎవరైనా ఉన్నయెడలా ఈ క్రింది తెలిపిన కార్యాలయం సహాయ పథక సంచాలకులు శ్రీమతి వై. సునంద, జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ, సెక్టార్-9, ఎంవిపి కాలనీ, డిఆర్‌డిఎ కాంప్లెక్స్ విశాఖపట్నం వారిని సంప్రదించవలసిందిగా కోరుతున్నారు.

## నవజీవన్ సేవా ఆశ్రమానికి
### ఎస్ బి ఐ సిబ్బంది వంట సామానులు అందజేత




భీమునిపట్టణము: కిష్టా కాలనీలో వున్న నవజీవన్ సేవా ఆశ్రమానికి వుయకేర్ వు సంస్థ ఆధ్వర్యంలో చిట్టి వలస ఎస్ బి ఐ సిబ్బంది సుమారు ఏడు వేలు రూపాయలు విలువ చేసే వంట సామానులు, బియ్యం అంధజేశారు. ఈ కార్యక్రమంలో వుయకేర్ వు సంస్థ ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీ నివాస రెడ్డి, ఎస్ బి.ఐ సభ్యులు, నవజీవన్ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు

## విద్యార్థులకు బిసి హాస్టళ్ళను సద్వినియోగం చేసుకోవాలి

రావులపాలెం : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్‌పిపి కోట చెల్లయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న బి.సి.హాస్టల్ వెల్ఫేర్ అధికారి, పర్యవేక్షకులు జి. రాజేంద్రప్రసాద్, ఎమ్‌పిడిఓ వై ఉమా మహేశ్వరరావులు పాల్గొన్నారు. వెనుకబడిన తరగతుల (బిసి) లకు నిర్వహించబడు చున్న బాలురు, బాలికల వసతి గృహాల్లో బాలుర వసతి గృహం నందు 100, బాలికల వసతి గృహంలో 100 మంది విద్యార్థులకు అవకాశం ఉందని, ప్రస్తుతం బాలుర వసతి గృహంలో 45 మంది మాత్రమే చేరియున్నారని, ఇంకనూ 55 మందికి, బాలికల వసతి గృహంలో 12 మందికి ఖాళీ కలవని ఎ.బి.డబ్ల్యు.ఓ టి. వెంకటేశ్వరరావు, హెచ్.డబ్ల్యు.ఓ. సిహెచ్ సాయిరాంలు తెలిపారు. మరిన్ని వివరములకు 9989029475 కు సంప్రదించవచ్చన్నారు. ప్రదమ ప్రాధాన్యత వెనుకబడిన తరగతుల (బిసి) విద్యార్థినీ, విద్యార్థులకు అవకాశం ఇవ్వబడునని, వెనుకబడిన తరగతుల విద్యార్థినీ విద్యార్థులు లేనియెడల ఎస్‌సి., ఎస్‌టి విద్యార్థినీ విద్యార్థులకు అవకాశం కల్పించబడునని వారు తెలిపారు.

## పందులను విచ్చలవిడిగా వదిలివేస్తే చర్యలు



యానాం: యానాం పట్టణ ప్రాంతంలోని విచ్చలవిడిగా సంచరిస్తున్న పందులను అదుపు చేసుకోకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు హెచ్చరించారు. వర్షాలు విపరీతంగా పడుతున్న నేపధ్యంలో పందుల సంచారంవలన అనేక రకాల అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని పందుల సంచారం ఉన్న ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పందుల పెంపకందారులు వారు ఏర్పాటుచేసుకున్న దొడ్డులోనే వాటిని పెంచుకోవాలని ఇతరులకు ఆటంకం కల్గించేవిధంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. మున్సిపల్ సిబ్బంది పందుల సంచారం అరికట్టాలని ఎన్నిసార్లు చెప్పుతున్నప్పటికీ పెడచెవినిపెట్టి వ్యవహరిస్తున్నారని ఇలా జరిగితే పెంపకం దారులపై కేసులు నమోదు చేస్తామన్నారు. పందుల నిర్మూలనకు చట్టపరమైన చర్యలు చేపడతామని ప్రజాప్రతినిధుల వద్దకువెళ్ళి సిఫార్సులు చేయించినా ఉపేక్షించేది లేదన్నారు.

ప్రజలు ఇచ్చిన ఫిర్యాదుమేరకు ప్రజా ప్రతినిధులు ఫోన్‌లుచేసి నిర్మూలనకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారన్నారు. పందు లతో వ్యాపారం చేసుకునేవారు బహిరంగంగా వాటిని వదిలివేసి డబ్బు సంపాదించుకోవడమే పనిగా పెట్టుకుంటే కఠినచర్యలు తప్పవని స్థానిక పరిపాలనాధికారి కార్యాలయంలో పందుల పెంపకందారులను హెచ్చరించారు. ఈ నెల 17లోగా పందుల సంచారాన్ని అరికట్టేందుకు పెంపకందార్లు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపురం ఎంఆర్ కళాశాలలో జాబ్ మేళా

పెద్దాపురం: స్థానిక మహారాణి కళాశాలలో ఉపముఖ్యమంత్రి, హెూంమంత్రి చినరాజప్ప ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించబడినది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి తరుపున వారి పి.ఎ. ఎ. సుబ్బారావు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. చైర్మన్ రాజా సూరిబాబురాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఉపాధి కల్పించాలన్న ఉద్ధేశ్యంతో రాష్ట్రంలో పలుచోట్ల జాబ్ మేళాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. పెద్దాపురంలో ఉపముఖ్యమంత్రి చినరాజప్ప ఆధ్వర్యంలో నేడు మహరాణీ కళాశాలలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ధ్యేయంతో ఈ జాబ్ మేళాను జరుపుతున్నట్లు చైర్మన్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జిల్లా అధికారి మాట్లాడుతూ మహారాణి కళాశాలలో ఏర్పాటుచేసిన జాబ్ మేళాకు సుమారు 1200 మంది విద్యావంతులు హాజరైనారని, 20 కంపెనీలకు సంబంధించి జాబ్‌మేళ జరుగుతుందని హైదరాబాద్, విశాఖ, విజయవాడ, లోకల్ ప్రాంతాల నుండి ఎంసిఎ, ఎంబిఎ, బిటెక్ మొదలగు అర్హతలతోపాటు ఏ విధమైన ప్రధానమైన అర్హతలతో పనిలేకుండా ఈ జాబ్ మేళను నిర్వహించనున్నట్లు జిల్లా అధికారి ఎస్. ప్రశాంత్‌కుమార్ తెలిపారు. హాజరైన విద్యావంతులను వివిధ తరగతులలో రిజిస్ట్రేషన్లు పూర్తి అయిన తరువాత ఇంటర్వ్యూలు నిర్వహించబడునని ప్రసాంత్‌కుమార్ తెలిపారు. జిల్లాలో ఎనిమిదిసార్లు జాబ్ మేళ నిర్వహించగా పెద్దాపురంలో రెండవసారి జాబ్‌మేళ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా మరిడమ్మవారి జాతర మహోత్సవం



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్దానిక రైల్వే స్టేషన్ రోడ్డు నందు కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ మరిడమ్మవారి జాతర మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవార్ని దర్శించుకునేందుకు గ్రామస్థులు, భక్తులు ఉదయం నుండే బారులు తీరారు.మహిళలు అమ్మవారికి సారె, చీర, చనివిడి, వడపప్పులు సమర్పించి మొక్కులు తీర్చుకొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఆలయ కమిటీ భారీకేడ్లు నిర్మించారు. గ్రామ జాతరలో భాగంగా దేవతామూర్తుల వేషధారణలు, గరగల నృత్యం, నేల వేషాలు, పలు వినోదాత్మక నృత్యాలతో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం భారీ జన సందర్శన మద్య అత్యంత వైభవంగా జరిగింది. అమ్మవార్ని పలువురు ప్రముఖులు దర్శించారు.

## జెఏసి విశాఖ కమిటీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం




విశాఖపట్నం: శుక్రవారం నగరంలో జగదాంబ వద్ద గల సిఐటియు కార్యాలయం జరిగిన ఏపి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్, టీచర్స్ మరియు వర్కర్స్ జెఏసి విశాఖ కమిటీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైం కాంట్రాక్టు ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా లీవ్‌లు, ప్రసూతి లీవ్ సౌకర్యాలు, హెల్త్ ఇన్సూరెన్సు, పిఎఫ్, ఇఎస్‌ఐల అమలు డిఏ చెల్లించాలని, ప్రతినెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని, విధి నిర్వహణలో చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని, 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, విద్యారంగంలో పార్ట్‌టైం ఉద్యోగులను ఫుల్‌టైంగా మార్చాలని, ఏడాదిలో 12 నెలలూ వేతనాలు చెల్లించాలని, నేషనల్ హెల్త్ మిషన్‌లో 35 క్యాజువల్ లీవులు పునరుద్ధరించాలని ఇచ్చిన హామీ ప్రకారం అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైం ఉద్యోగుల జెఏసి జిల్లా కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సభలో జెఏసి రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి నాగేశ్వరావు మాట్లాడుతూ దాదాపు 4 సంవత్సరాలు గడిచినా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామన్న హామీ నేటికీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. సర్వశిక్షాఅభియాన్‌లో పార్ట్‌టైం వ్యవస్థను కొనసాగిస్తున్నది. కాంట్రాక్టు వ్యవస్థకు బదులుగా ఔట్‌సోర్సింగ్ వ్యవస్థను తెస్తున్నది. పంచాయితీలలో నెలల తరబడి వేతనాలను చెల్లించడం లేదు. విద్యుత్ శాఖలో వేతన పెంపు చేయడం లేదు. ఈ సమస్యలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జెఏసి విజ్ఞప్తి చేస్తూ తీర్మానిస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖలు, సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున ఐక్య పోరాటాలు నిర్వహించాలని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జెఏసి పిలుపునిస్తున్నది. జూలై 30న జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా, ఆగస్టు 13న విజయవాడలో లక్షలాది మంది కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో జరుగు సభను జయప్రదం చేయాలని అన్నారు.

ఎన్నికలకు ముందర కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందర్నీ రెగ్యులరైజ్ చేస్తామన్న ప్రభుత్వం, అధికారంలోకి వచ్చాక ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను సుప్రీంకోర్టు తీర్పుల వలన రెగ్యులరైజ్ చేయలేమని చేతులు దులుపుకున్నది. నేడు సుప్రీంకోర్టు తీర్పులు అడ్డంకిగా ఉండటానికి గతంలోనే మన రాష్ట్రంలో జారీ చేసిన 2/94 చట్టం కాదా? తెలుగుదేశం ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఈ చట్టానికి సవరణలు తీసుకురావచ్చు. పై సమస్యలు పరిష్కారమయ్యేలా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వశాఖలు, సంస్థలు, పథకాలు, యూనివర్సిటీలలోని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైం ఉద్యోగులంతా ఐక్యంగా సమరశీలంగా ఆందోళనలను నిర్వహించాలని, అందుకు ఉద్యోగులందరూ సన్నద్ధం కావాలని జెఏసి పిలుపునిస్తున్నది.

**విశాఖ జిల్లా జెఏసి ఏర్పాటు** :

చైర్మన్ ఆర్.శంకరరావు, కో-చైర్మన్ ఎస్.ఇందివర, వి.రాంప్రసాద్, ఎస్.నాగరాజు, జె.శ్రీలక్ష్మి, జనరల్ సెక్రటరీ పి.మణి, ఆర్గనైజ్ సెక్రటరీ పి.వెంకటరెడ్డి, ట్రైజరర్ నూకరాజు, ఉపాధ్యక్షులు ఎ.మోహన్, ఉమ్మారెడ్డి, సుధాకర్, సత్యనారాయణ, నూకరాజు, సుమన్ కుమార్, దేవి,అశోక్, అప్పారావు, రాజయ్య, సునీలారాణి, సురేష్, సిహెచ్.మంగవేణి, జి.రాధబెహరా, కేదరిశ్వరరావు, కార్యదర్శులుగా ఈశ్వరి, సోమేశ్వరి, జాన్సీ, ఎం.కృష్ణ, శ్రీనివాస్, అచ్చెన్నాయుడు, చందరరావు, రాజు. వనాది, శ్రీనివాస్,లక్ష్మణ్, సురేష్‌కుమార్, సాయిశ్రీనివాస్, కె.సురేష్, ఈశ్వరి,భవానిలతో జెఏసి కమిటీ ఎన్నికైంది.


## సీఎం సహాయ నిధి అందజేత



దేవరాపల్లి : మండలంలోని కలిగొట్ల గ్రామనికి చెందిన రుత్తల లక్ష్మి కి సీఎం సహాయనిధి కింద రూ.30 వేలు చెక్కును మాడుగుల నియోజక వర్గం తెలుగు దేశం పార్టి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు అందజేశారు. మండల కేంద్రం లొని మహేశ్వరి నాయుడు ఇంటి వద్ద శుక్రవారం జరిగిన టి డి పి ముఖ్య నాయకుల సమావేశంలో ఆమెకు చెక్కును అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రుత్తల లక్ష్మి అనారోగ్యంతో బాధ పడడంతో వైద్య సాయం నిమిత్తము సీఎం సహాయం కోసం ప్రతిపాదనలు పంపగా ఈ నిధి మంజూరు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టి డి పి అధ్యక్ష, కార్యదర్శులు బండారు రామరావు, సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ రావాడ సింహాద్రినాయుడు, మాజీ జడ్పీటిసీ పోతల పాత్రు నాయుడు, వై .కరుణాకరరావు, కర్రి నాయుడు, సోమిరెడ్డి గోవింద, పెద్దాడ వెంకట రమణ, అల్లు అబద్ధం తదితరులు పాల్గొన్నారు .

# సొంత గూటికి..

- కాంగ్రెస్‌తో నా బంధం విడదీయలేనిది
- విభజన హామీలు నెరవేర్చేది కాంగ్రెస్ పార్టీయే
- హామీల అమల్లో మోదీ విఫలమయ్యారు
- ఏ బాధ్యత అప్పగించినా సమర్థంగా నిర్వహిస్తా
- మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి



దిల్లీ: కాంగ్రెస్ పార్టీతో తన బంధం విడదీయలేనిదని మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో తిరిగి చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

మా కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతోనే గుర్తింపు వచ్చింది. నా తండ్రి నాలుగు సార్లు, నేను నాలుగు సార్లు శాసనసభ్యుడిగా గెలిచామంటే అది కాంగ్రెస్ పార్టీ వల్లే. గాంధీ కుటుంబంతో సన్నిహితంగా మెలగడం వల్లనే నేను చీఫ్ విప్, స్పీకర్, ముఖ్యమంత్రి వంటి పదవులు అనుభవించగలిగాను. నేను వైఎస్‌కు అత్యంత సన్నిహితుడిని.

కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి రావడం సంతోషంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ ఏ బాధ్యత అప్పగించినా సమర్థంగా నిర్వహిస్తా. కాంగ్రెస్ వీడిన 30-40 మంది నేతలను తిరిగి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే విభజన హామీలు నెరవేరతాయి. ఏపీకి ప్రత్యేకహోదా కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యం. పార్లమెంటులో నాటి ప్రధాని ఇచ్చిన హామీలను ఎన్డీయే ప్రభుత్వం అపహాస్యం చేసింది. విభజన చట్టం అమల్లో మోదీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. విభజన చట్టం అమల్లో అధికార, ప్రతిపక్ష పార్టీలు విఫలమయ్యాయి. విభజన చట్టాన్ని రూపొందించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దాన్ని అమలు చేసేందుకు సిద్ధంగా ఉంది అని కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ చాందీ, అశోక్ గెహ్లాట్, పళ్లంరాజు, రఘువీరారెడ్డి తదితర సీనియర్ నేతలు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో స్పెషల్ యాక్షన్ ప్లాను అయలు చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నామని, 55 నియోజకవర్గాల్లో ప్రత్యేక రాజకీయ వ్యూహాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత రఘువీరారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిరణ్‌ను కాంగ్రెస్ లోకి సాదరంగా ఆహ్వాని స్తున్నామని అన్నారు. రాష్ట్రవిభజన జరిగిన భావోద్వేగంతో ఆయన పార్టీ నుంచి వెళ్లిపోయారని అన్నారు. భావోద్వేగాలతో కాంగ్రెస్‌కు దూరమైనవాళ్లంతా మళ్లీ పార్టీలోకి రావాలని రఘువీరా ఆహ్వానించారు. ఏపీని కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఆదుకోగలదని, రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే ఏపీకి న్యాయం జరుగుతుందని, విభజన చట్టంలో ఉన్న హామీలన్నీ అమలవుతాయని రఘువీరారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు అశోక్‌గెహ్లాట్, పల్లంరాజు తదితరులు పాల్గొన్నారు

## విశాఖపట్నంలో కేంద్ర జలవనరుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పర్యటన దృశ్యమాలిక












## అంగన్వాడీ కేంద్రాల్లో అసాంఘిక కార్యకలాపాలు

**అక్కరకు రాని పోలీసులు రాత్రి గస్తీ...ఆందోళనలో అంగన్వాడీలు**



నర్సీపట్నం : అంగన్వాడీ కేంద్రాల్లో రాత్రి వేళల్లో ఆకతాయిలు, తాగుబోతులు చేరి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. ప్రతీ రోజూ మున్సిపాలిటీలో పోలీసులు రాత్రి గస్తీ చేపడుతున్నారు. అయినా ఫలితం లేకపోయింది. గత నెలలో నర్సీపట్నంలోని ఒక మెర్జెడ్ అంగన్వాడీ కేంద్రంలో సరుకులు కూడా ఎత్తుకుపోయారు. మిగతా కార్యకర్తల వద్ద టౌన్‌లోని సమీకరించి స్టాకుని సరి చేసేసారని పత్రికలు కోడైకూశాయి. విశాఖజిల్లా కేంద్రంలో మరొక చోట రెండు కేంద్రాలను ఒక చోట చేర్చారు. ఒక కార్యకర్త నేను మెర్జెడ్ఎ కేంద్రాల పద్ధతిని అవలంభించను అని సిడిపిఓకి వార్నింగ్ ఇచ్చి తన పాత కేంద్రానికి పోయింది. అమరావతి, గుంటూరు జిల్లాల్లోను ఇదే పరిస్థితి ఉన్నా విషయాన్ని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లకుండా మసిపూసి మారెడు కాయ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అధికారులు లైజన్ డిపార్టుమెంట్‌తో పని చేయకపోతే అంగన్వాడీలు మరింత శిరోభారము తప్పదు.

### ఘనంగా కనకదుర్గమ్మ వారి ఆలయంలో లలితాసహస్రనామ హోమం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి తొలిపావంచ వద్ద వేంచేసిన శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయంలో శుక్రవారం ఘనంగా లలితాసహస్రనామ హోమం ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గం.లకు విఘ్నేశ్వ రుని పూజ,పుణ్యవచనం,అమ్మవారిక ి ముల మంత్ర జపములు నిర్వహించారు.11గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమ మాలను ప్రధాన అర్చకులు ముత్తు. సత్యనారాయణ, యడవల్లి.ప్రసాద్ తదితరులు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఈవో ఎమ్.జితేంద్ర, సూపరింటెండెంట్ బలువు.సత్య శ్రీనివాస్, టెంపుల్ ఇన్ స్పెక్టర్ పాల్నాటి. లక్ష్మీనారాయణ, ఆలయ అధికారులు,ఆలయ సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.పూజా కార్యక్రమాలు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదాలు అందజేశారు.

### ఘనంగా నేత్రోత్సవం

భీమునిపట్నం: స్థానిక శ్రీ శ్రీ శ్రీ సుభద్ర జగన్నాధస్వామి వారి కళ్యాణ రధోత్సవ వేడుకలు ఈ రోజు ఆలయ ప్రధాన అర్చకులు రొంపిచర్ల సింగరాచార్యులు, కృష్ణమాచార్యులు ఆద్వర్యంలో నేత్రోత్సవం గణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదిక సంఖ్యలో భక్తులు పాలుగున్నారు. వచ్చిన వారికీ తీర్ధ ప్రసాదాలు అందజేసారు.

## కుక్కల దాడిలో గొర్రెలు మృతి



నాతవరం :మండలంలోని ఏపిపురం పంచాయతీ కొత్తనాయుడుపాలెం గ్రామానికి చెందిన పల్లి చంటికి చెందిన గొర్రెలపై కుక్కలు దాడి చేయడంతో నాలుగు గొర్రెలు మృతి చెందాయి. రెండు గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. గత వారం రోజులుగా ఈ గ్రామానికి చెందిన కొరుప్రోలు పెదసత్తిబాబు 2 గొర్రెలు, పోలుపర్తి తాతబ్బాయి రెండు గొర్రెలు కుక్కల దాడిలో మృతి చెందాయి. ఈ కుక్కల దాడి వలన సుమారు రూ.80వేల నష్టపోయామని బాధితులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి కుక్కల బారి నుండి గొర్రెలకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

## తూర్పు కాపులకు సర్టిఫికేట్లు జారీ చేయాలి



గొలుగొండ : ఉత్తరాంధ్ర ప్రాంతంలో గల గొలుగొండ మండలంలో తూర్పు కాపులకు సర్టిఫికేట్లు జారీ చేయాలని కొంకసింగి గ్రామ ప్రాంత తూర్పు కాపు యువకులు శుక్రవారం గొలుగొండ తహశీల్దార్ అంబేద్కర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఉత్తరాంధ్రలో నివసించే కాపులను తూర్పుకాపులుగా బిసిడి కేటగిరిగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అయితే ఉత్తరాంధ్రలో అన్ని మండలాల్లో కాపులకు బిసి సర్టిఫికేట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. కానీ గొలుగొండ మండల పరిధిలో ఎక్కడా ఇవ్వడం లేదని వాపోయారు. దీంతో విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించి బిసిడి సర్టిఫికేట్లు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాపు యువకులు కె.పవన్‌మూర్తి, సాయిగణేష్, కె.స్వామి, వై.రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పాలిట శాపంగా మారిన రోడ్డు
### మా బ్రతుకులు ఇంతే... మా సమస్యలను పట్టించుకునే నాథుడే లేడు



కాకినాడ : గొల్లపాలెం నుండి కుయ్యేరు కు వెళ్లే రహదారి కాజులూరు గ్రామం మీదుగా అనునిత్యం భారీ వాహనాలు ప్రయాణం చేస్తూనే ఉంటాయి కాజులూరు లో కొద్దిపాటి వర్షం వస్తే చాలు ఈ రోడ్డుపై ప్రయాణం చేయడం కాజులూరు వాసులకు చాలా కష్టం ఈ రోడ్డు బురదమయంగా మారి వాహనాలు దిగబడి పోతున్నాయి దీంతో వాహనచోదకులు బాటసారులు అష్టకష్టాలు పడుతున్నారు ఈ రోడ్డుపై ఉన్న గుంటలకు కనీస తాత్కాలిక మరమ్మతులు కూడా చేపట్టడం లేదని స్థానికులు ఆవేదన చెందుతున్నారు కాజులూరు స్వయంచోదిత వాహకులు అయితే మాత్రం ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే భయపడుతున్నారు ఇక కాజులూరు గ్రామానికి చెందిన వృద్ధులు బాలింతలు గర్భిణి స్త్రీలు పిల్లలు రోడ్డుపై నడవాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సిందే ఎందుకంటే ఎప్పుడు చూసినా ఈ రోడ్డు బురదమయంగా ఉంటుంది దీనికితోడు ప్రక్కనే బ్రాందీ షాప్ ఉండడం వలన మహిళలు ఈ రోడ్డుపై నడవడానికి భయపడుతున్నారు బ్రాందీ షాప్ లో ఉండే వాటర్ బాటిల్స్, వాటర్ ప్యాకెట్లు, అడ్డమైన చెత్త రహదారిపైకి వచ్చి చేరుతున్నాయని గ్రామస్థులు వాపోతున్నారు అంతేకాదు ఈ రహదారిపై ఉన్న బురదగుంటలో పందులు స్వైర విహారం చేస్తున్నాయని అసలే వర్షాకాలం దీనికితోడురోడ్డుపై వర్షపునీరు బురద నీరుగా మారి రోడ్లపై నిల్వ ఉండటం వలన దోమలు చేరి చికెన్ గున్యా మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధుల నుండి మమ్మల్ని రక్షించాలని ప్రజలు ఆవేదన చెందుతున్నారు ఈ రహదారి మీదుగానే ఎండిఓ ఎమ్మార్వో స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ వైద్య అధికారులు వాహనాలు ప్రయాణిస్తూనే ఉంటాయి వీటిని చూస్తూ ఉంటారు కానీ దీనిపై చర్యలు మాత్రం శూన్యం ఇప్పటికైనా సంబంధిత అధికారులు తమకు న్యాయం చేయాలని ఈ రహదారి పునరుద్ధరణకు కలెక్టర్ దీనిపై సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# అత్యాచారానికి పాల్పడితే మృగాళ్లకు మరణ శిక్షే

## ఇకపై చట్టాలను కఠినతరం చేస్తాం

## ప్రభుత్వ పథకాలు నిలిపేస్తాం

## ఉత్తరాఖండ్ ప్రభుత్వం కీలక నిర్ణయం

## బీజేపీ వర్కింగ్ కమిటీ సమావేశంలో సీఎం నిర్ణయం

డెహ్రాడూన్ : మైనర్ బాలికలపై నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఉత్తరాఖండ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మైనర్ బాలికలపై అత్యాచారానికి పాల్పడే మృగాళ్లకు మరణ శిక్ష విధించాలని రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేయనుంది. ఈ మేరకు బిల్లును రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నట్లు ముఖ్యమంత్రి త్రివేంద్రసింగ్ రావత్ ప్రకటించారు. కాశీపూర్‌లో శుక్రవారం జరిగిన బీజేపీ వర్కింగ్ కమిటీ సమావేశంలో సీఎం ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. అత్యాచారాలను అరికట్టడానికి ఇకపై కఠిన చట్టాలను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోందని, త్వరలోనే ఈ చట్టాన్ని అమలులోకి తీసుకువస్తామని రావత్ వెల్లడించారు.

కాగా, మైనర్ బాలికలపై అత్యాచారం జరిపిన వారికి మరణశిక్ష విధించాలని మధ్యప్రదేశ్, రాజస్థాన్, హర్యానా ప్రభుత్వాలు ఇదివరకే చట్టం రూపొందించిన విషయం తెలిసిందే. మహిళలపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తులకు ప్రభుత్వ పథకాలను నిలిపివేస్తామని ఇటీవల హర్యానా ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ కట్టర్ ప్రకటించిన విషయం విధితమే.

# ముఖ్య అతిథిగా ట్రంప్‌కు భారత్ ఆహ్వానం



దిల్లీ: వచ్చే ఏడాది రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఆహ్వానించినట్లు సమాచారం. ఈ ఏడాది భారత ప్రభుత్వం ఏప్రిల్‌లోనే ట్రంప్‌కు ఆహ్వానం పంపించిందని, దీనిపై ట్రంప్ యంత్రాంగం సానుకూలంగా స్పందించిందని తెలుస్తోంది. గత గణతంత్ర దినోత్సవ వేడుకలకు పది ఏషియాన్ దేశాల ప్రతినిధులను ఆహ్వానించిన సంగతి తెలిసిందే. ట్రంప్ భారత్ ఆహ్వానాన్ని అంగీకరించి వచ్చే గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైతే ఈ వేడుకకు హాజరైన రెండో అమెరికా అధ్యక్షుడు అవుతారు. 2015లో అప్పటి అధ్యక్షుడు బరాక్ ఒబామా రిపబ్లిక్ డే పరేడ్‌కు ముఖ్య అతిథిగా వచ్చిన సంగతి తెలిసిందే. అమెరికా ఇతర దేశాల ఉత్పత్తుల దిగుమతులపై సుంకం పెంచుతూ వాణిజ్య యుద్ధానికి తెర లేపిన నేపథ్యంతో పాటు ఇరాన్ నుంచి చమురు దిగుమతిని ఆపేయాలని భారత్‌ను అమెరికా హెచ్చరిస్తున్న సమయంలో ట్రంప్‌ను ఆహ్వానించడం గమనార్హం. ఇటీవల అమెరికా, భారత్‌ల మధ్య జరగాల్సిన 2+2 చర్చలు కూడా వాయిదా పడిన సంగతి తెలిసిందే.

# డ్రెజ్జింగ్ కార్పొరేషన్‌ను ప్రైవేటీకరించే ఆలోచన లేదు

## సాగరమాల ప్రాజెక్టులో మేజర్ పోర్టుల పాత్ర కీలకం

## కేంద్రమంత్రి గడ్కరీ



విశాఖపట్నం: డ్రెజ్జింగ్ కార్పొరేషన్‌ను ప్రైవేటీకరించే ఆలోచన లేదని, డీసీఐ ప్రధాన కార్యాలయం విశాఖలోనే ఉంటుందని కేంద్ర మంత్రి గడ్కరీ చెప్పారు. డీసీఐలో మరిన్ని ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ప్రకాశం జిల్లా వాడ రేవుకు 3వేల ఎకరాలు కేటాయస్తే పోర్టు నిర్మాణానికి సిద్ధమని, ఈ మేరకు రాష్ట్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని గడ్కరీ చెప్పారు. విశాఖ పోర్టుకు అనుబంధంగా శాటిలైట్ పోర్ట్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ప్రధాన పోర్టుల నుంచి వ్యవసాయ, ఆక్వా ఉత్పత్తుల ఎగుమతికి ప్రాధాన్యమిస్తామని, అన్ని మేజర్ పోర్టుల్లో టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సాగరమాల ప్రాజెక్టులో మేజర్ పోర్టుల పాత్ర కీలకంగా ఉంటుందని గడ్కరీ చెప్పారు.డ్రెజ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డీసీఐ)విషయంలో ఓ నిర్ణయానికి వచ్చామన్నారు. దీనికి సంబంధించిన కేంద్ర కార్యాలయం విశాఖలోనే ఉంటుందని, దానిని మూసివేసే ప్రసక్తే లేదని తెలిపారు. డీసీఐని బలోపేతం చేయడమే మా లక్ష్యమని, దీనికి సంబంధించి కెబినెట్ నోట్ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. డీసీఐ సేవల్లో మరింత పోటీ పెంచి, మరికొన్ని ఉద్యోగాలు కల్పిస్తామని గడ్కరీ తెలిపారు. వాటర్‌వేస్ టూరిజం అభివృద్ధి చేయబోతున్నామని, ముంబై నుంచి గోవాకు టూరిజం క్రూయిజ్‌టు నడుపుతున్నామన్నారు. పోర్టుల ఆధునీకరణ, యాంత్రీకరణంగా గైడ్ చేసేందుకు మద్రాస్ ఐఐటీ సహకారం తీసుకుంటున్నామని తెలిపారు. మురుగు నీరు సముద్రంలో చేరకుండా సీవెజ్ ప్లాంట్‌ల నిర్మాణం అన్నీ పోర్టులకు తప్పనిసరి చేశామని పేర్కొన్నారు.

# వాట్సాప్ సందేశాలపై కేంద్రం నిఘా!



న్యూఢిల్లీ: ఆన్‌లైన్ సమాచారం మీద నిఘా పెట్టడానికి కేంద్రం సోషల్ మీడియా హబ్‌ను ఏర్పాటు చేయడంపై సుప్రీం తీవ్రంగా స్పందించింది. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంను ఆశ్రయించిన పిటిషనర్ వాదనలు విన్న కోర్టు రెండు వారాల్లోగా సమాధానం చెప్పాలని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖను ఆదేశించింది. కేంద్రం సోషల్ మీడియా హబ్ సాయంతో ప్రజల వాట్సాప్, ట్విటర్, ఈ మెయిల్స్ సందేశాలను తెలుసుకోవాలనుకుంటుందని తృణమూల్ కాంగ్రెస్ నేత మహువా మోయిత్రా సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. దాన్ని విచారించిన సీజేఐ దీపక్ మిశ్ర, డీవై చంద్రచూడ్, ఏఎం ఖన్విల్కర్ లతో కూడిన ధర్మాసనం రెండు వారాల్లో సమాధానం చెప్పాలని కేంద్రాన్ని ఆదేశం చింది. దానిపై అటార్నీ జనరల్ (ఏజీ) వేణు గోపాల్ సాయాన్ని కోరింది. కేంద్రం ప్రజల వాట్సాప్ సందేశాల మీద నిఘా పెట్టా లను కుంటోంది. దానివల్ల నిత్యం ప్రభుత్వ నిఘాలో ఉండే రాజ్యం ఏర్పడుతుంది అని బెంచ్ వెల్లడించింది. సోషల్ మీడియా హబ్‌ను ఏర్పాటు చేయడానికి కేంద్రం ఆగస్టు 20న టెండర్‌ను ప్రారంభిం చనుంది అని మోయిత్రా తన పిటిషన్‌లో వెల్లడించారు.

# 10 నిమిషాల్లో ఏడు పేలుళ్ల

- 19 మంది మృతి .. పలువురికి తీవ్ర గాయాలు
- పేలుడుకు కారణాలు తెలియాల్సి ఉంది

బీజింగ్: చైనాలోని ఓ రసాయన కర్మాగారంలో భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో దాదాపు 19 మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను హుటాహుటీన దగ్గర్లోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. చెంగ్డులోని యిబిన్ హెంగ్డా టెక్నాలజీ రసాయనిక కర్మాగారంలో ఈ పేలుడు జరిగింది. పేలుడు జరగడానికి గల కారణాలు తెలియరాలేదు. పది నిమిషాల వ్యవధిలోనే ఏడు పేలుళ్ల శబ్దాలు విన్నట్లు ప్రత్యక్ష సాక్షి ఒకరు మీడియాకు వెల్లడించారు. పేలుడు ధాటికి కర్మాగారం నుంచి పెద్ద ఎత్తున మంటలు ఎగిసి పడుతున్నాయి. వాటిని అదుపుచేసేందుకు అగ్నిమాపక దళాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఈ పేలుడుకు సంబంధించిన ఫొటోలు చైనా సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ కమ్ముకు న్నట్లు కనిపిస్తోంది. దీనిపై స్పందించేందుకు కర్మాగార యాజమాన్యం సిద్ధంగా లేదు. భారీ శబ్ధం వినిపించింది.

# తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

హైదరాబాద్ : రెండు తెలుగు రాష్ట్రాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వర్ష సూచన చేసింది. వాయువ్య బంగాళాఖాతం దాని పరిసర ప్రాంతాలలో అల్పపీడనం ఏర్పడిందని, దీనికి అనుబంధంగా 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని తెలిపింది. ఉత్తర చత్తీస్‌గఢ్ దాని పరిసర ప్రాంతాలలో 1.5 కిలోమీటర్ల ఎత్తు వద్ద ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని పేర్కొంది.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com